ప్రజావీక్షణం దినపత్రిక
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400

# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :295 19 శనివారం సెప్టెంబర్ 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

## చెబితే నేనే భోజనం పెట్టి పొలం చూపించేవాడ్ని: హరీశ్ రావు

- సిద్దిపేటలో తన భూముల పరిశీలనపై హరీశ్ రావు స్పందన
- వస్తున్నారని చెబితే తానే ఏర్పాట్లు చేసేవాడినని వ్యాఖ్య
- 3,000 మంది పోలీసుల మోహరింపుపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన హరీశ్
- తన ఆస్తులన్నీ అఫిడవిట్‌లో ప్రకటించానని స్పష్టీకరణ
- అబద్ధాలు ప్రచారం చేయొద్దని కాంగ్రెస్ నేతలకు హితవు



సిద్ధిపేటలోని తన భూములను పరిశీలించేందుకు వస్తున్న కాంగ్రెస్ నాయకులకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆసక్తికర ఆహ్వానం పలికారు. తనకు ముందే సమాచారం అందించి ఉంటే, తానే స్వయంగా అన్ని ఏర్పాట్లు చేసి, వారికి భోజన వసతి కల్పించి మరీ తన పొలాన్ని చూపించేవాడినని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం సిద్ధిపేటలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.తన భూము లను పరిశీలించేందుకు కాంగ్రెస్ నేతలు మూడు జిల్లాల నుంచి సుమారు 3,000 మంది పోలీసుల బందోబస్తుతో వస్తున్నారన్న వార్తలపై హరీశ్ రావు స్పందించారు. "ప్రేమ, ఆప్యాయతలకు, ఆతిథ్యానికి సిద్ధిపేట పెట్టింది పేరు. అటువంటి ప్రాంతానికి రావడానికి ఇంత భయమెందుకు? ...మిగతా 2 లో...



## మీ ఆశీస్సులు నాకు కొత్త శక్తినిచ్చాయి...

- పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ మోదీ కృతజ్ఞతలు
- దేశవ్యాప్తంగా చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందించిన ప్రధాని
- వికసిత భారత్ నిర్మాణం కోసం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు

తన పుట్టినరోజు సందర్భంగా దేశవిదేశాల నుంచి వెల్లువెత్తిన శుభాకాంక్షలు, ఆశీస్సులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు చూపిన ప్రేమ, ఆప్యాయత తనను ఎంతగానో కదిలించాయని, భారత ప్రజలకు సేవ చేసేందుకు కొత్త శక్తిని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం సోషల్ మీడియాలో ఒక సందేశాన్ని పోస్ట్ చేశారు."దేశవ్యాప్తంగా, ప్రపంచ నలుమూలల నుంచి వెల్లువెత్తిన శుభాకాంక్షలు, ఆశీస్సులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతి ఒక్కరి ఆత్మీయ పదం నాకు అమూల్యమైనది. ...మిగతా 2 లో...

## కేసీఆర్, హరీశ్ రావు భూములపై పూర్తి ఆధారాలు ఉన్నాయి

- కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారన్న పొంగులేటి
- 2004లో ఒక ఎకరా మాత్రమే చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల భూములు ఎలా వచ్చాయని ప్రశ్న
- తమ గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని వ్యాఖ్య



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారని, సర్వే అనంతరం వ్యత్యాసాలు బయటపడితే ఆయనకు నోటీసులు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో కేవలం ఒక ఎకరం భూమి మాత్రమే ఉందని చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల విలువైన భూములు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. తమ భూముల కోసం వచ్చిన దళితులను నిలబెట్టి పసుపు నీళ్లు చల్లించిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిదని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ మంత్రి హరీశ్ రావుపై కూడా పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. వట్టినాగులపల్లి భూమిపై హరీశ్ రావు మాటలు మార్చుతున్నారని, ట్రస్ట్ పేరిట భూములను దారి మళ్లించారని ఆరోపించారు. ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో రంగనాయక్ సాగర్ ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న 13 ఎకరాల భూమిని డిలీట్ చేయించి, అతి తక్కువ ధరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా రూ. 5.40 కోట్ల ప్రభుత్వ నిధులతో ఆ ల్యాండ్‌కు ప్రయోజనం చేకూరేలా రోడ్డు వేయించుకున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమ వ్యాపార కుటుంబాలపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదన్న మంత్రి, ఈ భూ అక్రమాలకు సహకరించిన అధికారులు ఎంతటివారైనా సరే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, సిద్దిపేటలో ఆక్రమణకు గురైన భూముల్లో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మిస్తామని స్పష్టం చేశారు.

## నందిగ్రామ్‌లో అనూహ్య మలుపు..

### కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన మమత!

- నందిగ్రామ్ బరి నుంచి తప్పుకున్న మమత వర్గం అభ్యర్థి
- కాంగ్రెస్ అభ్యర్థికి పూర్తి మద్దతు ప్రకటించిన దీదీ
- ఇండియా కూటమి ఐక్యత కోసమే ఈ నిర్ణయమన్న మమత
- బీజేపీ ఒక జుమ్లా పార్టీ అని తీవ్ర విమర్శలు



పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. నంది గ్రామ్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నట్లు మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. ...మిగతా 2 లో...

'మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు టీఎంసీ'.. ఎన్నికల సంఘంపై రాహుల్

## షాకింగ్ కామెంట్స్...

- మమతా వర్గానికి రాహుల్ గాంధీ మద్దతు
- ఈసీ, బీజేపీపై రాహుల్ తీవ్ర ఆరోపణలు
- రెండు టీఎంసీ వర్గాల మధ్య పేరు, గుర్తుపై వివాదం
- కొత్త పేర్లు, గుర్తులు ఎంచుకోవాలని ఈసీ ఆదేశం



- టీఎంసీ పేరు, గుర్తును తాత్కాలికంగా ఫ్రీజ్ చేసిన ఎన్నికల సంఘం

పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పేరు, ఎన్నికల గుర్తును ఎన్నికల సంఘం తాత్కాలి కంగా నిలిపివేయడంపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పంది ంచారు. మమతా బెనర్జీ నేతృత్వం లోని టీఎంసీ వర్గానికి మద్దతు ప్రక టించిన ఆయన.. బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి ప్రతిపక్ష పార్టీలను చీల్చే ందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపిం చారు. 'మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు తృణమూల్ కాం గ్రెస్' అంటూ రాహుల్ గాంధీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ...మిగతా 2 లో...



సిద్దిపేట భూముల్లో కాషాయ జెండాలు పాతుతాం: కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్

## తీవ్ర ధ్వజం...

- భూకబ్జా ఆరోపణలకు ఆధారాలు ఉంటే భూములు స్వాధీనం చేసుకోవాలన్న బండి సంజయ్.
- కేసీఆర్ కు పుట్టుకతోనే వందల ఎకరాలు లేవనే విషయం అర్థమవుతోందని వ్యాఖ్య.
- కేసీఆర్ గతమంతా అవినీతి, భూదందాలతో నిండిపోయిందని ఆరోపణ.

...మిగతా 2 లో...

## 22ఏ భూములపై సర్కార్ కీలక నిర్ణయం..

సమస్యలకు చెక్ పెట్టేలా హైలెవల్ కమిటీ!

- చైర్మన్‌గా సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్
- ఇద్దరు ఉన్నతాధికారులు సభ్యులుగా నియామకం
- భూ యజమానుల విజ్ఞప్తుల పరిశీలన
- క్షేత్రస్థాయి సమస్యలపై కమిటీ దృష్టి
- పరిష్కారానికి కార్యాచరణ రూపొందించనున్న కమిటీ

"తెలంగాణలో సెక్షన్ 22-ఏ కింద నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాకు సంబంధించి భూ యజమానులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పెండింగ్ విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కరించేందుకు హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసింది. దీనిపై ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ముగ్గురు ఉన్నతాధికారులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. సీసీఎల్ఏ కమిషనర్ లోకేశ్ కుమార్‌ను కమిటీ చైర్మన్‌గా నియమించారు. లా సెక్రటరీ పాపిరెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారు. 22-ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న అంశాలను కమిటీ సమగ్రంగా పరిశీలించనుంది. భూ యజమానులు ఎదుర్కొంటున్న క్షేత్రస్థాయి సమస్యలు, వారి విజ్ఞప్తులను పరిశీలించి పరిష్కారానికి అవసరమైన కార్యాచరణను రూపొందించనుంది. ఏళ్లుగా నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో వాటి క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ల విషయంలో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీపై భూ యజమానుల్లో ఆశలు నెలకొన్నాయి. సమస్యలను వేగంగా పరిశీలించి పరిష్కారం చూపే దిశగా కమిటీ పనిచేయనుంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించగా, తాజాగా ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది."



మా ఆస్తులు తీసుకుని రూ. 1,000 కోట్లు ఇవ్వండి: రేవంత్ కు

## కేటీఆర్ సవాల్..!

- బీఆర్ఎస్ నాయకులను టార్గెట్ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్న కేటీఆర్
- హైదరాబాద్ అభివృద్ధి కోసం రాత్రంబవళ్లు ప్రయత్నించామని వెల్లడి
- కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల భూమి ఉందని అసత్య ప్రచారం చేశారని మండిపాటు



ఫార్ములా ఈ-రేస్ కేసులో నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టు విచారణకు హాజరైన అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లా డుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరు చుకుపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టో హామీ లను అమలు చేయడం వదిలేసి, బీఆర్ఎస్ నాయకులను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యంగా మారిందని ఆయన ఆరోపిం చారు. కేసీఆర్ కుటుంబం రూ. లక్ష కోట్లు కొల్లగొట్టిందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ కేటీఆర్ ఒక సంచలన ఆఫర్ విసిరారు. "మా కుటుంబ ఆస్తులన్నింటినీ ప్రభుత్వమే తీసుకుని, దానికి ప్రతిఫలంగా మాకు రూ. వెయ్యి కోట్లు ఇస్తే ఎక్కడ సంతకం పెట్టమన్నా పెడతాను. మిగిలిన రూ. 99,000 కోట్లతో ప్రజలకు ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను అమలు చేయండి" అని సవాల్ చేశారు. అలాగే భూకేటాయింపుల ఆరోపణలపై మాట్లాడుతుండగా, గతంలో కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల భూమి ఉందంటూ అసత్య ప్రచారం చేశారని, కానీ ఇటీవల అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి స్వయంగా కేసీఆర్‌కు ఉన్నది కేవలం 67 ఎకరాలేనని ఒప్పుకున్నారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా బెదిరేది లేదని, న్యాయపరంగానూ, రాజకీయంగానూ ఈ వేధింపులను ఎదుర్కొంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# కుంభమేళా తరహాలోనే రాబోయే గోదావరి పుష్కరాలు





-ఏప్రిల్ నాటికి పనులు పూర్తి కావాల్సిందే

-గత పుష్కరాల్లో తలెత్తిన సవాళ్లు ఈసారి పునరావృతం కావొద్దు

-ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసుకుని సమష్టిగా ఏర్పాట్లు చేయండి

-గోదావరి పుష్కరాలు-2027 కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలు

**మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం, సెప్టెంబర్ 18:**

కుంభమేళా తరహాలోనే రాబోయే గోదావరి పుష్కరాలను నిర్వహించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని, అందుకు అనుగుణంగా వచ్చే ఏప్రిల్ నాటికి పనులు పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసుకుని సమష్టిగా ముందుకెళ్లాలని అధికారులను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. గత పుష్కరాల్లో తలెత్తిన సవాళ్లు ఈసారి పునరావృతం కాకుండా క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని వారికి దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం ఆయన అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో నిర్వహించిన “గోదావరి పుష్కరాలు - 2027” కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోదావరి పుష్కరాల సన్నద్ధత, ప్రముఖ దేవాలయాల వద్ద అభివృద్ధి పనులు, ఘాట్ల నిర్మాణం, రవాణా, మౌలిక వసతులు, ఇతర ఏర్పాట్ల పురోగతిపై సమీక్షించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పుష్కర ఏర్పాట్లలో సమన్వయ లోపం తలెత్తకుండా జిల్లాలవారీగా ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. రద్దీ అధికంగా ఉండే టైర్-1 ప్రాంతాల్లో అత్యాధునిక సాంకేతికతతో కూడిన కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా చేపట్టాల్సిన అదనపు ఏర్పాట్లపై ఘాట్ల వారీగా ప్రత్యేకంగా కలెక్టర్లతో క్షేత్రస్థాయి అధ్యయనం చేయించామన్నారు. పుష్కరాలు మొదలయ్యే నాటికి పూర్తయ్యే అవకాశమున్న పనులకే తొలుత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. చివరి వరకూ వేచి చూడకుండా గ్రౌండ్ రియాల్టీకి అనుగుణంగా ప్రతి పనికి ఒక నిర్దేశిత గడువును విధించుకోవాలని ఆదేశించారు. ఆయా పనుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేలా ఇంటిగ్రేటెడ్ డ్యాష్‌బోర్డ్‌ను వెంటనే అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. ఇంజినీర్ల కొరత తలెత్తకుండా ఆర్అండ్‌బీ, ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకోవాలన్నారు. పుష్కరాల సమయంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ముందే ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించాలని చెప్పారు. భద్రాచలం వద్ద ఎస్టీపీ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ఎన్ని నిధులనైనా కేటాయించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధంగా ఉన్నారని, పుష్కర ఏర్పాట్లు, పనుల నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని తేల్చి చెప్పారు.

# పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుంది

-మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

-నూతనంగా పదవులు పొందిన వారిని ఘనంగా సన్మానించిన మున్సిపల్ పాలకవర్గం

**మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం, సెప్టెంబర్ 18:**

పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు.రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ల ఆశీస్సులతో పదవులు పొందిన వారిని మంథని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యదర్శిగా ఎన్నికైన ఆరెల్లి కిరణ్ గౌడ్, మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం చైర్మన్ గా నియామకమైన వంగల తిరుమలేష్, శ్రీ గౌతమేశ్వర ఆలయం చైర్మన్ గా నియామకమైన గుండ రాజు లను మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, పాలకవర్గం తరుపున వారిని ఘనంగా సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పథకాలను, మంథని నియోజకవర్గంలో, మంథని మున్సిపల్లో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆరెల్లి కిరణ్ గౌడ్ కి సూచించారు, శ్రీ లక్ష్మీనారాయణ ఆలయ చైర్మన్ వంగల తిరుమలేష్, శ్రీ గౌతమేశ్వర ఆలయ చైర్మన్ గుండ రాజు లకు రాబోయే పుష్కరాలను విజయవంతం చేయాలని, పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని, శ్రీ లక్ష్మీనారాయణ ఆలయం వద్ద ఏ పండుగ జరిగిన భక్తులు ఎక్కువగా వస్తారు.కాబట్టి తగిన భద్రతలు చేపట్టి, ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ లకు సూచించడం జరిగింది.మీ ముగ్గురికి కూడా మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు ల, మా పాలకవర్గం కూడా మీకు ఎల్లప్పుడూ మద్దతు గా ఉంటమన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి ఆరెల్లి కిరణ్ గౌడ్, శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయం చైర్మన్ వంగల తిరుమలేష్, శ్రీ గౌతమేశ్వర ఆలయం చైర్మన్ గుండ రాజు లు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అవకాశం కల్పించినందుకు ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు,టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# 11వ వార్డు గణపతి పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దంపతులు

**మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం, సెప్టెంబర్ 18:**

మంథని మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, వారి సతీమణి మాజీ ఎంపీటీసీ వొడ్నాల ప్రవళిక పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మంథని శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గా గుండా రాజు

-నియామకపు ఉత్తర్వులను అందజేసిన మంత్రి శ్రీధర్ బాబు

-ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్న గుండా రాజు

**మంథని ప్రతినిధి, ప్రజా వీక్షణం, సెప్టెంబర్ 18**

: మంథని పట్టణంలోని గోదావరి నది ఒడ్డునగల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ గా బోయిని పేట మాజీ వార్డు సభ్యుడు గుండా రాజు నియామక మయ్యారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం గుండా రాజు ను దేవాలయ చైర్మన్ గా నియమించిన ఉత్తర్వులను అంద జేశారు. శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాల యం చైర్మన్ గా తనను నియమి ంచడం పట్ల గుండారాజు హర్షం వ్యక్తం చేశారు. తన నియామకానికి



సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తన ఎన్నికకు సహకరించిన మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహెందర్ రెడ్డి మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, బోయినిపేట కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఈ సందర్భంగా గుండా రాజు పేర్కొన్నారు. గుండా రాజుకు శ్రీ గౌతమేశ్వర దేవాలయ చైర్మన్ పదవి రావడం పట్ల మంథని పట్టణంలోని ముదిరాజులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు

# మీ ఆశీస్సులు నాకు కొత్త శక్తినిచ్చాయి...

మొదటిపేజీ తరువాయి

ఇది ప్రజలకు సేవ చేసేందుకు నాకు పునరుత్తేజాన్ని ఇస్తుంది” అని ప్రధాని తన పోస్టులో తెలిపారు. తన పుట్టినరోజున దేశవ్యాప్తంగా ఎందరో పౌరులు ‘సేవా’ కార్యక్రమాల్లో పాల్గొనడాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. నిస్వార్థ సేవ మన జాతీయ స్ఫూర్తిలో అంతర్భాగమని, అది సామాజిక బంధాలను బలోపేతం చేస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే లక్ష్యాన్ని ప్రధాని గుర్తుచేశారు. “వికసిత భారత్ నిర్మాణానికి మనమందరం కలిసికట్టుగా కృషి చేద్దాం” అని పిలుపునిచ్చారు. ప్రధాని పుట్టినరోజున అధికారిక కార్యక్రమాలకు బదులుగా రక్తదాన శిబిరాలు, పరిశుభ్రత కార్యక్రమాలు, మొక్కలు నాటడం, ఉచిత వైద్య శిబిరాలు వంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించడం ఇటీవలి కాలంలో ఆనవాయతీగా మారింది.రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, కళాకారులతో పాటు సామాన్య పౌరులు సైతం ప్రధానికి శుభాకాంక్షలు తెలిపారు. వ్యక్తిగత మైలురాళ్లను సైతం జాతీయ లక్ష్యాలతో అనుసంధానించడం ద్వారా దేశ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ప్రధాని సందేశంలో మరోసారి స్పష్టంగా కనిపించింది.

# నందిగ్రామ్‌లో అనూహ్య మలుపు.. కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన మమత!

మొదటిపేజీ తరువాయి

తమ పార్టీ అభ్యర్థి నామినేషన్‌ను ఉపసంహరించుకున్న నేపథ్యంలో, బీజేపీకి వ్యతిరేకంగా ‘ఇండియా’ కూటమి ఐక్యతను చాటేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు.ఉప ఎన్నికకు ఇంకా నెల రోజుల సమయం ఉండగానే, మమత నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అభ్యర్థి సంచితా ప్రధాన్ అనూహ్యంగా తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఈ పరిణామంతో తాము మరో అభ్యర్థిని బరిలోకి దించబోమని, కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌కు పూర్తిస్థాయిలో మద్దతిస్తామని మమతా బెనర్జీ వెల్లడించారు.ఈ సందర్భంగా మమత బెనర్జీ మాట్లాడుతూ, “మేము పోరాటానికి సిద్ధంగా ఉన్నాము. దేశం నుంచి బీజేపీని తరిమికొట్టడమే మా లక్ష్యం. ఇండియా కూటమికి మా పూర్తి సంఘీభావం ఉంటుంది” అని పేర్కొన్నారు. అంతకుముందు రోజు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తనకు ఫోన్ చేశారని, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సైతం మద్దతు తెలుపుతూ సందేశం పంపారని ఆమె వివరించారు. ఇదే క్రమంలో బీజేపీని ఒక ‘జుమ్లా పార్టీ’గా ఆమె అభివర్ణించారు.రాష్ట్ర సచివాలయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి సువేందు అధికారిని కలిసిన తర్వాత సంచితా ప్రధాన్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకోవడం గమనార్హం. కాగా టీఎంసీలోని రెండు వర్గాలకు ఎన్నికల సంఘం కొత్త గుర్తులను కేటాయించింది. మమత వర్గానికి ‘ఫుట్‌బాల్ ప్లేయర్’, ప్రత్యర్థి వర్గానికి ‘ఎన్వలప్’ గుర్తులను కేటాయించిన సంగతి తెలిసిందే.

# ‘మొదట శివసేన.. తర్వాత ఎన్సీపీ.. ఇప్పుడు టీఎంసీ’.. ఎన్నికల సంఘంపై రాహుల్ షాకింగ్ కామెంట్స్

మొదటిపేజీ తరువాయి

ప్రతిపక్ష పార్టీని చీల్చి, ఆ తర్వాత దాని ఎన్నికల గుర్తును లాక్కునే విధంగా ఒకే తరహా పరిణామాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ‘ఓట్ల చోరీ, ప్రభుత్వం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ కూడా’ అంటూ విమర్శలు చేశారు. అయితే ఎన్నికల సంఘం మాత్రం టీఎంసీలో రెండు వర్గాలు పార్టీపై హక్కు కోరుతున్న నేపథ్యంలోనే ఈ మధ్యంతర నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. మమతా బెనర్జీ వర్గం, మరో వర్గం ఇకపై ‘ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్’ పేరు, ‘ఫ్లవర్స్ అండ్ గ్రాస్’ గుర్తును ఉపయోగించకూడదని ఆదేశించింది. రెండు వర్గాలు కొత్త పేర్లు, గుర్తుల నుంచి తమకు కావాల్సిన వాటిని ఎంచుకోవాలని సూచించింది. ఈ నిర్ణయం తుది తీర్పు కాదని, వివాదంపై తుది నిర్ణయం తర్వాత తీసుకోనున్నట్లు ఈసీ స్పష్టం చేసింది. అక్టోబర్ 6న నందిగ్రామ్, రెజినగర్ అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలోనే ప్రస్తుత టీఎంసీ పేరు, గుర్తుపై తాత్కాలిక ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఇదే సమయంలో మమతా వర్గం ప్రత్యామ్నాయ పేరు, గుర్తు ఎంపికలను ఈసీకి పంపింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా ఈసీ నిర్ణయాన్ని తప్పుబట్టారు. టీఎంసీని బలహీనపరిచే ప్రయత్నంగా ఆయన అభివర్ణించారు. బీజేపీకి ఈసీ అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపణలు చేశారు. ఇవన్నీ కాంగ్రెస్ నేతల ఆరోపణలేనని, ఎన్నికల సంఘం మాత్రం తన మధ్యంతర ఉత్తర్వుల్లో రెండు వర్గాల హక్కులను సమానంగా ఉంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

# చెబితే నేనే భోజనం పెట్టి పొలం చూపించేవాడ్ని: హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి

ఇంత భారీ స్థాయిలో పోలీసు బలగాలతో రావాల్సిన అవసరం లేదు” అని ఆయన వ్యాఖ్యానించారు.తన జీవితం ఒక తెరిచిన పుస్తకమని స్పష్టం చేసిన హరీశ్ రావు, క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి ప్రజలకు నిజాలు చెప్పాలని కాంగ్రెస్ నేతలను కోరారు. తాను ఎన్నడూ భూకబ్జాలకు పాల్పడలేదని, ప్రజాధనాన్ని దోచుకోలేదని స్పష్టం చేశారు. తన ఆస్తుల వివరాలన్నీ ఎన్నికల అఫిడవిట్‌లో స్పష్టంగా ఉన్నాయని, వాటిని గమనించిన ప్రజలు తనను ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన గుర్తుచేశారు.

# సిద్దిపేట భూముల్లో కాషాయ జెండాలు పాతుతాం: కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ తీవ్ర ధ్వజం...

మొదటిపేజీ తరువాయి

సిద్దిపేట భూముల వ్యవహారంపై తెలంగాణ రాజకీయం మరింత వేడెక్కింది. ఈ వివాదంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భూకబ్జాలకు సంబంధించి నిజంగా ఆధారాలు ఉంటే వెంటనే ఆ భూములను స్వాధీనం చేసుకుని కేసీఆర్ కుటుంబంతో సహా బాధ్యులైన బీఆర్ఎస్ నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఆరు గ్యారంటీల అమలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కాంగ్రెస్ ఈ డ్రామాలకు తెరలేపిందని, కేసీఆర్‌తో లాలూచీ పడేందుకే అసెంబ్లీలో ప్రత్యేక విచారణ కమిషన్ వేశారా అని ఎద్దేవా చేశారు.కేసీఆర్ గతమంతా అక్రమాలు, అవినీతి, భూదందాలతోనే నిండిపోయిందని బండి సంజయ్ ఆరోపించారు. ఎన్నికల అఫిడవిట్లను పరిశీలిస్తే కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాల యజమాని కాదనే విషయం స్పష్టమవుతుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకే బాటలో పయనిస్తూ పరస్పర ఆరోపణలతో కాలయాపన చేస్తున్నాయని, ఈ భూదోపిడీపై త్వరలోనే బీజేపీ ఆధ్వర్యంలో ‘దండయాత్ర’ చేపడతామని హెచ్చరించారు. ఆక్రమిత భూముల్లో కాషాయ జెండాలు పాతి పేదలకు పంచుతామని స్పష్టం చేసిన బండి సంజయ్, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే రెండు పార్టీల అవినీతి, భూఆక్రమణలపై కఠిన విచారణ జరిపిస్తామని చెప్పారు.

# జీలుగుమిల్లిలో ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలు ప్రారంభించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు






## - ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సేవా కార్యక్రమాలు:...పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**జీలుగుమిల్లి సెప్టెంబర్ 18(ప్రజా వీక్షణం)**

జీలుగుమిల్లి మండల కేంద్రంలో గ్రేస్ మందిర్ ఆధ్వర్యంలో, జంగారెడ్డిగూడెం మమతా హాస్పిటల్ వైద్య బృందం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని, అలాగే శ్రీ సూర్య బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శుక్రవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా వైద్య శిబిరంలో అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే పరిశీలించి, వైద్య సిబ్బందితో మాట్లాడారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహిం చి, ఆరోగ్య సమస్యలకు తగిన సూచనలు మరియు మందులు అందించాలని వైద్యులను కోరారు.అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, అత్యవసర సమయాల్లో రక్తం అవసరమైన వారికి రక్తదానం ద్వారా ప్రాణదానం చేయడం ఎంతో గొప్ప సేవ అని అన్నారు. యువత రక్తదాన కార్యక్రమాల్లో ముందుకు వచ్చి స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి ఉచిత వైద్య, రక్తదాన శిబిరాలను నిర్వహించడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం సేవా సంస్థలు, ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ బి. ఎజ్రా శాస్త్రి, గ్రేస్ మందిర్ యూత్ సభ్యులు, కూటమి నాయకులు పద్దం వెంకటకృ ష్ణ, నెలటూరి మోహన్, డాక్టర్లు, సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి..

**ఉన్నత లక్ష్యాలను సాధించాలి : వెదుళ్లపల్లి ఎస్సై ఎం. వెంకటేశ్వర్లు**

**బాపట్ల బధిరుల ఆశ్రమ పాఠశాల,కళాశాలలో విద్యార్థులతో నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సు**

**ప్రత్యేక అభ్యుదయ విద్యార్థులు పట్టుదలతో చదివి జీవితంలో రాణించాలని ఆకాంక్ష**

**విద్యార్థులకు నైతిక విలువలు,మంచి నడవడిక నేర్పించడంలో ఉపాధ్యాయుల పాత్ర అభినందనీయం**

**బాపట్ల : సెప్టెంబర్ 18 ( ప్రజా వీక్షణం )**

నేటి యువతను పెడదోవ పట్టిస్తున్న మత్తు పదార్థాలు అసాంఘిక కార్యకలాపాల పట్ల విద్యార్థులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వెదుళ్ళపల్లి ఎస్సై ఎం. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బాపట్ల మండలం వెదుళ్లపల్లిలోని ప్రసిద్ధ బధిరుల ఆశ్రమ పాఠశాల మరియు కళాశాల ప్రాంగణంలో గురువారం విద్యార్థినీ విద్యార్థుల కోసం ఒక ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, చిన్న వయసులోనే చెడు వ్యసనాల బారిన పడితే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు అంధకారమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ పూర్తి దృష్టిని కేవలం చదువు, క్రీడలు నైపుణ్యాభివృద్ధిపైనే కేంద్రీకరించి, సమాజంలో ఉన్నతమైన పౌరులుగా ఎదిగి తల్లిదండ్రులకు, కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని హితవు పలికారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డి.ఎస్. రజియా సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రత్యేక అభ్యుదయ విద్యార్థులు అయినప్పటికీ, పట్టుదలతో చదివి అన్ని రంగాల్లో రాణించగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యార్థులకు కేవలం అకడమిక్ చదువులు మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలు మంచి నడవడిక నేర్పించడంలో తమ ఉపాధ్యాయ బృందం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఇలాంటి అవగాహన సదస్సులు విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని, చైతన్యాన్ని నింపడానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొంటూ పోలీసు శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన పెంపొందించుకున్నారు.




# కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ములకలపల్లి మండల కమిటీ

## నిరసన ర్యాలీతో దద్దరిల్లిన మండల కేంద్రం

**ములకలపల్లి:సెప్టెంబర్ 18(ప్రజా వీక్షణం)**

దేశంలో డిజిటల్ విప్లవానికి ప్రతీకగా నిలిచిన యూపీఐ లావాదేవీలపై కేంద్ర ప్రభుత్వం విధించిన పన్నును తక్షణమే ఎత్తివేయాలని, ఆన్‌లైన్ చెల్లింపులను మరింత సరళతరం చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు, మండల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శు క్రవారం ములకలపల్లి మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ సంయుక్త మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించి, ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్రం తీసుకొచ్చిన 'మర్చంట్ డిస్కౌంట్ రేట్' విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు.ఈ ఆందోళన కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు మరియు మండల కార్యదర్శి పోతుగంటి లక్ష్మణ్, మరొక మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సాధారణ ప్రజలకు పూర్తిగా ఉచితంగా ఉంటాయని భావిస్తున్న యూపీఐ సేవలను, కేవలం అమెరికా ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం పన్నుల వలయంలోకి లాగిందని ఆరోపించారు. బ్రిటిష్ కాలంలో టీ, కాఫీలను ఉచితంగా అలవాటు చేసి వ్యాపారం చేసినట్టుగానే.. అమెరికా యూపీఐ కంపెనీలు కూడా పదేళ్లు ఉచిత సేవలు అందించి ప్రజలకు అలవాటు చేసిన తర్వాత, ఇప్పుడు తొలుత వాణిజ్య రంగంపై, క్రమేణా సామాన్యులపై ఈ పన్నుల భారాన్ని మోపే ప్రమాదం ఉందని హెచ్చరించారు.వ్యాపార సంస్థలు చెల్లించే ఈ పన్నును చివరకు వినియోగదారుల నుంచే ముక్కుపిండి వసూలు చేస్తారని, దీనివల్ల దేశ ప్రజలపై రూ. 30 వేల కోట్లకు పైగా అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేస్తున్న సొమ్మును ప్రజా సంక్షేమానికి వాడకుండా, కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. ప్రస్తుత మోడీ పాలనలో ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని, సామాన్యుల వేతనాలు పాతాళానికి పడిపోయాయని నాయకులు అన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో యూపీఐ లావాదేవీలపై పన్ను విధించడం అనేది "మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా" మారిందని విమర్శించారు.ఈ నిరసన కార్యక్రమంలో రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నకిరేకంటి నాగేశ్వరరావు, కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు, పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు నూపా సరోజిని, రైతు సంఘం మండల కార్యదర్శి ఎర్రగొర్ల రామారావు, అలాగే నాయకులు కోర్సా ఆదిలక్ష్మి, మీడియం వసంత, వేలకం కన్నయ్య, సోడే అనురాధ, గుర్రం లక్ష్మి, రవిచంద్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వాన్ని నిలదీశారు.డిజిటల్ లావా దేవీలపై కేంద్ర ప్రభుత్వం విధించిన పన్నులను తక్షణమే రద్దు చేసి, సామాన్యులకు ఎలాంటి భారం పడకుండా ఉచితంగా, సరళంగా ఆన్‌లైన్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వారు మరోసారి కోరారు.




# బాపట్ల రెడ్ క్రాస్ భవనం నందు ఉచిత హోమియో వైద్య శిబిరం

**బాపట్ల : సెప్టెంబర్ 18 ( ప్రజా వీక్షణం )**

శుక్రవారం బాపట్ల జిల్లాలోని రెడ్ క్రాస్ సొసైటీ భవనంనందు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మరియు జిల్లేలమూడి ప్రభుత్వ హోమియో వైద్యురాలు డాక్టర్ ఐనాపురపు భువనేశ్వరి రోగులను పరిశీలించి, అనంతరం ఉచితంగా హోమియో మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ ఉచిత హోమియో వైద్య శిబిరంలో అన్ని రకాల దీర్ఘకాలిక మరియు తరుణ వ్యాధులకే కాకుండా, ఎక్కడా తగ్గని మొండి వ్యాధులకు అత్యుత్తమైన ప్రభుత్వ హోమియో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, కావున బాపట్ల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ ఉచిత హోమియో వైద్య శిబిర సేవలను వినియోగించుకొని, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణ బట్టు మరియు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలు కురవాలంటూ పెద్ద చెరువులో మైనార్టీ సోదరుల ప్రార్థనలు..

**దేవరకద్ర సెప్టెంబర్ 18 ప్రజావీక్షణం**

ఎల్ నినో ప్రభావంతో వర్షాలు కురవక ఇప్పటివరకు దేవరకద్ర మండలంలో ఎక్కడ కూడా చెరువులు, కుంటలు నిండలేదు. ఎక్కడ చూసినా బోసిపోయిన చెరువులు, కుంటలే దర్శనమిస్తున్నాయి .వర్షాలు కురవాలంటూ దేవరకద్ర మున్సి పాలిటీ కేంద్రంలో మైనార్టీ సోదరులు పెద్ద చెరువులో శుక్రవారం రోజు సామూహికంగా ప్రార్థనలు చేశా రు. సందర్భంగా మైనార్టీ సోదరులు వర్షాలు కురవాలంటూ పెద్ద చెరువులో ప్రార్థనలు చేశారు. వర్షాలు లేక వేసిన పంటలు ఎక్కడికి అక్కడే ఎండిపోయే పరిస్థితి ఉందని రాబోయే కాలంలో తాగు నీటికి కూడా గడ్డుకాలం ఏర్పడే అవకా శం ఉందని, పశు పక్షాధులకు సైతం నీళ్ల దొరకని పరిస్థితి దాపురించిం దని ముస్లిం సోదరులు అందరూ సామూహి కంగా ప్రార్థనలు చేసి వర్షాలు కురవాలంటూ ఆ వరుణ దేవుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర పట్టణ అధ్యక్షుడు ఫారుక్, ఖదీర్, గౌస్, మాజీద్ , లియాఖత్ , రషీద్, నూర్, సైఫ్, ఖాలీద్ , జాహెద్ , అమీర్ , పాష, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.





# నేడు బాపట్ల పట్టణంలో నవతరం పార్టీ ప్రచార ఫ్లెక్సీ ల ఏర్పాటు

**బాపట్ల : సెప్టెంబర్ 18 ( ప్రజా వీక్షణం )**

మునిసిపల్ ఎన్నికలలో ' ఒక్కరూపాయికే పార్టీ టిక్కెట్ ' ( బీ – ఫారం ) పేరుతో బాపట్ల జిల్లా నవతరం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం బాపట్ల జిల్లా కేంద్రంలో ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నట్టు బాపట్ల జిల్లా అధ్యక్షులు షేక్ కరీం శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు.




# మత్తు పదార్థాలు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి..

ఉన్నత లక్ష్యాలను సాధించాలి : వెదుళ్లపల్లి ఎస్సై ఎం. వెంకటేశ్వర్లు

బాపట్ల బధిరుల ఆశ్రమ పాఠశాల,కళాశాలలో విద్యార్థులతో నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సు

ప్రత్యేక అభ్యుదయ విద్యార్థులు పట్టుదలతో చదివి జీవితంలో రాణించాలని ఆకాంక్ష

విద్యార్థులకు నైతిక విలువలు,మంచి నడవడిక నేర్పించడంలో ఉపాధ్యాయుల పాత్ర అభినందనీయం

**బాపట్ల : సెప్టెంబర్ 18 ( ప్రజా వీక్షణం )**

నేటి యువతను పెడదోవ పట్టిస్తున్న మత్తు పదార్థాలు అసాంఘిక కార్యకలాపాల పట్ల విద్యార్థులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వెదుళ్ళపల్లి ఎస్సై ఎం. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బాపట్ల మండలం వెదుళ్లపల్లిలోని ప్రసిద్ధ బధిరుల ఆశ్రమ పాఠశాల మరియు కళాశాల ప్రాంగణంలో గురువారం విద్యార్థినీ విద్యార్థుల కోసం ఒక ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, చిన్న వయసులోనే చెడు వ్యసనాల బారిన పడితే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు అంధకారమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ పూర్తి దృష్టిని కేవలం చదువు, క్రీడలు నైపుణ్యాభివృద్ధిపైనే కేంద్రీకరించి, సమాజంలో ఉన్నతమైన పౌరులుగా ఎదిగి తల్లిదండ్రులకు, కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని హితవు పలికారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డి.ఎస్. రజియా సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రత్యేక అభ్యుదయ విద్యార్థులు అయినప్పటికీ, పట్టుదలతో చదివి అన్ని రంగాల్లో రాణించగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యార్థులకు కేవలం అకడమిక్ చదువులు మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, నైతిక విలువలు మంచి నడవడిక నేర్పించడంలో తమ ఉపాధ్యాయ బృందం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఇలాంటి అవగాహన సదస్సులు విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని, చైతన్యాన్ని నింపడానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొంటూ పోలీసు శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన పెంపొందించుకున్నారు.




# గణపతికి ఘనంగా పూజలు..

**దేవరకద్ర సెప్టెంబర్ 18 ప్రజావీక్షణం**

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక అనుష హైస్కూల్ పాఠశాలలో ఐదవ రోజు అయిన వినాయక చవితి సందర్భంగా శుక్రవారం భక్తి శ్రద్ధతో గణపతికి పూజ చేశారు. అర్చకులు ప్రాణేష్ చారి, ఆధ్వర్యంలోపూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మణెమ్మ తిప్పారెడ్డి, ఉపాధ్యాయులు విశ్వప్రభ, కల్పన, సరస్వతి, బిందు,ఇందు, మంజుల శశికళ, మమత, ష హిన, కృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల రెడ్ క్రాస్ భవనం నందు ఉచిత హోమియో వైద్య శిబిరం

**బాపట్ల : సెప్టెంబర్ 18 ( ప్రజా వీక్షణం )**

శుక్రవారం బాపట్ల జిల్లాలోని రెడ్ క్రాస్ సొసైటీ భవనంనందు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మరియు జిల్లేలమూడి ప్రభుత్వ హోమియో వైద్యురాలు డాక్టర్ ఐనాపురపు భువనేశ్వరి రోగులను పరిశీలించి, అనంతరం ఉచితంగా హోమియో మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ ఉచిత హోమియో వైద్య శిబిరంలో అన్ని రకాల దీర్ఘకాలిక మరియు తరుణ వ్యాధులకే కాకుండా, ఎక్కడా తగ్గని మొండి వ్యాధులకు అత్యుత్తమైన ప్రభుత్వ హోమియో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, కావున బాపట్ల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ ఉచిత హోమియో వైద్య శిబిర సేవలను వినియోగించుకొని, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణ బట్టు మరియు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# కాలువల ప్రక్షాళనకు ప్రత్యేక చర్యలు నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా చూడాలి - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజా వీక్షణం)**

తాడేపల్లిగూడెం పట్టణంలో కాలువల పరిశుభ్రత, నీటి ప్రవాహం సజావుగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని తణుకు రోడ్డు నుంచి పత్తిపాడు వరకు ఉన్న కాలువను శుక్రవారం అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. కాలువలో పేరుకుపోయిన పూడిక, చెత్తాచెదారం, కాలువ పక్కన పెరిగిన చెట్లు, పిచ్చిమొక్కలను తొలగించి పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్స్ ఏర్పాటు చేసి కాలువల పరిరక్షణకు శాశ్వత చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలు కురిసే సమయంలో నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, కాలువల్లో పూడిక, చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా పర్యవేక్షణ ఉండాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మున్సిపల్, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కాలువల అభివృద్ధి, పరిశుభ్రత, పరిరక్షణకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశించారు. పట్టణ పరిశుభ్రత కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాదని, ప్రజలు కూడా భాగస్వాములై కాలువల్లో చెత్త వేయకుండా సహకరించాలని చెప్పారు. పరిశుభ్రమైన, సురక్షితమైన తాడేపల్లిగూడెం కోసం ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో పాలూరి వెంకటేశ్వరరావు, వాడపల్లి సుబ్బరాజు, మద్దిపాటి రవితేజ, ఆంజనేయులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# పోలవరం నియోజకవర్గంలో టీడీపీ "గ్రీవెన్స్" ప్రజా దర్బార్: తక్షణమే స్పందించిన నేతలు!

**కొయ్యలగూడెం, సెప్టెంబర్ 18:(ప్రజా వీక్షణం)**

కొయ్యలగూడెం టౌన్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ సమావేశం మరియు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) అత్యంత విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమానికి ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు బడేటి రాధాకృష్ణయ్య మరియు పోలవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. అలాగే ?సమావేశంలో భాగంగా చొప్పరవన్నగూడెం గ్రామస్థులు తమ ప్రాంతంలోని కరెంట్ (విద్యుత్) సమస్యతో పాటు రోడ్లు, డ్రైనేజీ సమస్యలను నేతల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై జిల్లా పార్టీ అధ్యక్షులు బడేటి రాధాకృష్ణయ్య మరియు ఇన్చార్జ్ బొరగం శ్రీనివాసులు వెంటనే స్పందించారు. అక్కడికక్కడే ఏలూరు ఎలక్ట్రికల్ ఎస్ఈ అంబేద్కర్ కి ఫోన్ ద్వారా మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. స్పందించిన ఎస్ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని సానుకూలంగా హామీ ఇచ్చారు. ?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్రీవెన్స్ ద్వారా ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యల పరిష్కారంలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పారేపల్లి రామారావు, మొగపర్తి సోంబాబు, అమరవరపు అశోక్, మునిశెట్టి నాగేశ్వరరావు, సుంకవల్లి సాయి, మంగిన వెంకటరమణ, నాయుడు రామకృష్ణ గౌడ్, అలాగే సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు, జయవరపు శ్రీరామ్ మూర్తి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డాక్టర్ సుంకర గోపాలయ్యకు

## జాతీయ స్థాయి సాహిత్య పురస్కారం.

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజా వీక్షణం)**



ప్రముఖ సాహితీ విమర్శకుడు, డి.ఆర్.గో యెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖాధిపతి డాక్టర్ సుంకర గోపాలయ్యకు జాతీయ స్థాయి సాహిత్య పురస్కారం లభించింది. భీమునిపట్నం సాహితీ యజ్ఞం, భీమిలి సంస్కృతి వేదిక సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహిం చిన "విమర్శ" పోటీలలో డాక్టర్ సుంకర గోపాలయ్య విశేష ప్రతిభను కనబరిచా రు. ఆయన రచించిన విమర్శనా వ్యాసం న్యాయ నిర్ణేతల ప్రశంసలు అందుకుని పురస్కారానికి ఎంపికైంది. ఉత్తరాంధ్ర వర్ధమాన కవిత్వం అనే అంశంపై డాక్టర్ సుంకర గోపాలయ్య విశ్లేషణాత్మకంగా రాసిన వ్యాసం పోటీలో ఉత్తమ రచనగా నిలిచింది. ఈ మేరకు ఆయనకు ప్రతిష్టా త్మక అవార్డును బహుకరించను న్నట్లు నిర్వాహక సంస్థలు ప్రకటించాయి. నవంబర్ 1వ తేదీన భీమునిపట్నంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో నగదు బహుమతిని అందజేసి ఆయన్ను ఘనంగా సత్కరించనున్నారు. ఈ సందర్భంగా పలువురు సాహిత్య ప్రముఖులు, సన్నిహితులు డాక్టర్ సుంకర గోపాలయ్యకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# దేవాలయంలో గణపతికి పూజలు..

**దేవరకద్ర సెప్టెంబర్ 18 ప్రజావీక్షణం**

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహాగణప తికి ఆర్యవైశ్యసంఘం మహిళలు యువకులు ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు ఐదవ రోజు అయిన శుక్రవారం నిర్వహించారు. అర్చకు లు హరి శంకర శర్మ మహాగ ణపతికి అభిషేకాలను నిర్వహించి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవై శ్య సంఘం మహిళలు వారి వారి దంపతులు పాల్గొన్నారు.





# రైతు బజార్‌కు పునర్వైభవం తీసుకొస్తాం

## రైతుకు గిట్టుబాటు ధర వినియోగదారుడికి నాణ్యమైన కూరగాయలు అందించడమే లక్ష్యం

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజా వీక్షణం)

రైతు బజార్‌కు పూర్వ వైభవం తీసుకొచ్చి కొనుగోలుదారులతో మళ్లీ కళకళలాడేలా చేస్తామని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. రైతులు తమ పంటలను మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా తీసుకొచ్చి అమ్ముకునే అవకాశం కల్పిస్తామని చెప్పారు. స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ పక్కనున్న రైతు బజార్ ను ఆయన అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. శిథిలావస్థలో ఉన్న రైతు బజార్ ను, పరిసరాలను పూర్తిస్థాయిలో శుభ్రం చేసి, అవసరమైన మరమ్మతులు చేపట్టి నెల రోజుల్లోగా అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. రైతులు తమ పంటలను నేరుగా విక్రయించుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు బజార్ అందుబాటులోకొస్తే రైతులకు మధ్యవర్తుల ప్రమేయం తగ్గి, తమ పంటలకు మెరుగైన ధర పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అదే సమయంలో వినియోగదారులు నాణ్యమైన, తాజా కూరగాయలను సరసమైన ధరలకు కొనుగోలు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీల్, వర్తనపల్లి కాశీ, సిహెచ్ రమేష్, వాడపల్లి సుబ్బరాజు, శనగన రాంబాబుతోపాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# "బీసీ అంటే బలహీనత కాదు... బీసీ అంటే ఒక శక్తి"..

## బీసీ హక్కుల కోసం గద్వాల గడ్డపై సింహ గర్జన..

## బీసీ సింహ గర్జన విజయవంతం హక్కుల సాధన కోసం ఉద్యమ కార్యాచరణకు పిలుపు..

## ప్రభుత్వ సలహాదారుడు వి.హన్మంతు రావు..

దేవరకద్ర ,సెప్టెంబర్ 18: ప్రజా విక్షణం

బీసీల హక్కులు,ఆత్మగౌరవం,సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కోసం గద్వాల గడ్డపై నిర్వహించిన బీసీ సింహ గర్జన విజయవంతమైంది.ఏఐసీసీ అగ్ర నాయకత్వం,ఎంపీ రాహుల్ గాంధీ సూచనల మేరకు టీపీసీసీ పిలుపుతో ఈ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గద్వాల డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, బీసీ సంక్షేమం మరియు అభివృద్ధి అంశాల బాధ్యతలు నిర్వహిస్తున్న వి. హన్మంతరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా వి.హన్మంతరావు, మాట్లాడుతూ బీసీల హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య,రాజ్యాంగబద్ధ మార్గంలో ఉద్యమాన్ని మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వంద రోజుల పాటు సభలు, సమావేశాలు నిర్వహించి బీసీలను చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టి, అనంతరం ఢిల్లీలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించే దిశగా కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.సింహ గర్జన కేవలం సభ కాదు..హక్కుల కోసం గొంతుక గద్వాల గడ్డపై వినిపించిన బీసీ సింహ గర్జన ఒకరోజు కార్యక్రమంతో ముగిసేది కాదని,బీసీ సమాజాన్ని చైతన్యపరిచి హక్కుల సాధన దిశగా ముందుకు నడిపించే ఉద్యమానికి ఇది ఒక వేదికగా నిలిచిందని నిర్వాహకులు పేర్కొన్నారు.దేశంలో బీసీలు గణనీయమైన జనాభాగా ఉన్నప్పటికీ,జనాభా నిష్పత్తికి అనుగుణంగా అవకాశాలు,రాజకీయ ప్రాతినిధ్యం ,విద్యా,ఉద్యోగ అవకాశాలు అందాలనే డిమాండ్‌ను ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.42 శాతం రిజర్వేషన్ల డిమాండ్ సహా బీసీల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని నాయకులు పిలుపునిచ్చారు .చైతన్యమే బీసీల బలం బీసీ సమాజం ఇక తమ హక్కుల గురించి ప్రశ్నించే స్థాయి నుంచి వాటి సాధన కోసం సంఘటితంగా కృషి చేసే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ.మన పిల్లలకు నాణ్యమైన విద్య,మన యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు, మన మహిళలకు ఆర్థిక సాధికారత,బీసీ వృత్తులకు ప్రోత్సా హం,జనాభా నిష్పత్తికి అనుగుణంగా రాజకీయ ప్రాతినిధ్యం,ఇవన్నీ సాధించాలంటే బీసీలలో ఐక్యత,చైతన్యం,సంఘటిత పోరాటం అవసరమని నాయకులు స్పష్టం చేశారు."బీసీ అంటే బలహీనత కాదు,బీసీ అంటే ఒక శక్తి.ఆ శక్తి ఐక్యమైతే హక్కుల సాధనకు బలమైన ప్రజాస్వామ్య ఉద్యమంగా మారు తుంది" అనే నినాదంతో సభ మార్మోగింది .కులాలు ,ప్రాంతాలు,వర్గాల మధ్య భేదాలను పక్కనపెట్టి బీసీ సమాజం మొత్తం ఒకే వేదికపైకి రావాలని,రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసంశాంతియుతంగా,ప్రజాస్వా మ్య పద్ధతిలో గళం విప్పాలని పిలుపునిచ్చారు.గద్వాల గడ్డపై ప్రారంభమైన ఈ బీసీ సింహ గర్జన రాష్ట్రవ్యాప్తంగా బీసీ సమాజంలో చైతన్యాన్ని తీసుకురావాలని, హక్కుల సాధన కోసం చేపట్టనున్న భవిష్యత్ కార్యాచరణలో ప్రతి బీసీ కుటుంబం భాగస్వామి కావాలని నాయకులు కోరారు.అనంతరం పాత బస్టాండ్ నుంచి క్రిష్ణవేణి చౌరస్తా లోని పూలే విగ్రహన్నికి,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జిల్లా కలెక్టరు కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కు ఓబిసి డిమాండ్ లతో



వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో ఏఐసిసి ఓబిసి రుద్ర సంతోష్,టిపిసిసి జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్,మహబూబ్‌నగర్ డిసిసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్,రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘ్ స్టేట్ చైర్మన్ రాజేందర్ ప్రసాద్ యాదవ్,తెలంగాణ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, టిపిసిసి నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఇంచార్జీ కొండెటి మల్లయ్య,టిపిసిసి ఓబిసి కన్వీనర్ ధనలక్ష్మి,మాజీ చైర్మన్ బండారి భాస్కర్,ఓబిసి వైస్ చైర్మన్ టి.సి.శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహులు యాదవ్,వైస్ చైర్మన్ శంకర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ హన్మంతు,మల్ల శ్రీనివాసులు ,డిసిసి సభ్యులు రామేశ్వరమ్మ,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,గడ్డం కృష్ణారెడ్డి,శ్యామ్ కుమార్,అచ్చన్న గౌడ్, రామన్ గౌడ్, కొత్త గణేష్, గౌస్,మాబాషా ,ఇసాక్ ,మోహిన్,కౌన్సిలర్లు,ఆయా గ్రామ సర్పంచులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోండి..

దేవరకద్ర సెప్టెంబర్ 18 ప్రజా విక్షణం

ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య అధికారి శరత్ చంద్ర, కోరారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా ఇంటి పరిశుభ్రత గురించి ఇంటి యజమానులకు వివరించారు. ఇంటి యజమానులు ఇంటి ముందున్న కుళాయి నీటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలా ఉంటే ఎటువంటి వ్యాధులు కూడా రావని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఓ అశోక్ కుమార్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ హామీల అమలులో ఘోరంగా విఫలమైన కూటమి ప్రభుత్వం

## ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్

తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజా వీక్షణం)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా సూపర్ సిక్స్ హామీల అమలులో ఘోరంగా విఫలమైందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ ఆరోపించారు.నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నా వాటిని కూడా నియంత్రిం చడంలో విఫలమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పశ్చిమ గోదావరి జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని స్థానిక కపర్తి భవన్‌లో జిల్లా అధ్యక్షుడు కలిశెట్టి వెంకట్రావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహి ంచారు. ముఖ్య అతిథి ఆవుల శేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సూపర్ సిక్స్ హామీలను గాలికొదిలేసిందని విమర్శిం చారు. గ్రామీణ ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులతో పేదలు వలసలు వెళ్తున్నా ప్రభుత్వం కరవు నివారణ చర్యలు చేపట్టడం లేదన్నారు. ఇటీవల జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులోను కరవు నివారణపై చర్చించక పోవడం ఆశ్చర్యకరమని తెలిపారు. గ్రామాల్లో ఉపాధి లేక ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్న నేపథ్యంలో ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టాలని డిమాండ్ చేశారు.పేదలకు ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు, పక్కా ఇళ్లు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం వహించకూడదన్నారు. పింఛన్ల మంజూరుకు కేవలం 19 రోజుల గడువు విధించడం సరికాదన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా కరవు నివారణ చర్యలు చేపట్టాలని, గ్రామీణ పేదలు, రైతులు, చేతివృత్తిదారులు, కౌలు రైతులకు నెలకు రూ.10 వేల చొప్పున కరవు పింఛన్ అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి 35 కిలోల బియ్యంతో పాటు 16 రకాల నిత్యావసర వస్తువులను రేషన్ దుకాణాల ద్వారా అందించాలని కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కోణాల భీమారావు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పేదలకు విద్య, వైద్యం అందుబాటులో లేకుండా చేసిందని ఆరోపించారు. దళితులు, గిరిజనులపై దాడులు, హత్యలు, అత్యాచా రాలు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదల



పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం లేదన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ భూములను కాపాడేందుకు భూ పోరాటాలకు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ భూములను పేదలకు ఇళ్ల స్థలాలు, సాగు భూములుగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం మండల కార్యదర్శి మండల నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జయచంద్ర, సనపల శ్రీనివాసులు, చౌదరి, శాంతికుమారి, కోన గొల్లయ్య, యు.నాగలక్ష్మి, ఎన్.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలి

## పాత వస్తువులను చెత్తలో వేయకుండా ఆర్ఆర్ఆర్ కేంద్రాలకు అందించాలి

## అసిస్టెంట్ కమిషనర్ భవాని బాబు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజా వీక్షణం)

పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యర్థాలను సక్రమంగా నిర్వహించే అలవాటును చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందని తాడేపల్లిగూడెం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ డి.భవాని బాబు సూచించారు. తాడేపల్లిగూడెం స్పెషల్ గ్రేడ్ కమిషనర్ ఎం.ఏసుబాబు ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ--2026 కార్యక్రమంలో భాగంగా 18వ వార్డులోని మాగంటి అన్నపూర్ణదేవి ఓరియంటల్ గర్ల్స్ హైస్కూల్‌లో శుక్రవారం పాత పుస్తకాలు, ఈ-వేస్ట్, ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భవాని బాబు మాట్లాడుతూ పాత పుస్తకాలు, పాడైపోయిన పెన్నులు, బ్యాటరీలు, కీబోర్డులు, ప్లాస్టిక్ వస్తువులను ఇతర చెత్తతో కలిపి పడేయకూడదని సూచించారు. వాటిని విడిగా సేకరించి ఆర్ఆర్ఆర్ కేంద్రాలకు అందిస్తే, వాటిని పునర్వినియోగం, రీసైక్లింగ్ చేసుకునే అవకాశం ఉంటుందని, తద్వారా చెత్త పరిమాణం తగ్గడంతో పాటు పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందని తెలిపారు. రెడ్యూస్, రీయుజ్, రీసైకిల్ అనే మూడు సూత్రాలను ప్రతి విద్యార్థి పాటించడంతో పాటు తమ కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వారికి కూడా అవగాహన కల్పించాలని సూచించారు. పరిశుభ్రమైన తాడేపల్లిగూడెం కోసం ప్రజలందరూ మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ వై. వెంకటరమణ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ జి. సీతారాం, మున్సిపల్ మేనేజర్ పి. ప్రసాదరావు, స్వర్ణ గ్రామం--స్వర్ణ వార్డు మేనేజర్ ఎం. నాగరాజు, ఎన్విరాన్మెంటల్ డిప్యూటీ ఇంజనీర్ రామారావు, ఎన్విరాన్మెంటల్ అసిస్టెంట్ ఇంజనీర్ హరీష్, శానిటేషన్ సూపర్వైజర్ సోమేశ్వరరావు, శానిటేషన్ సెక్రటరీలు, విద్యార్థులు పాల్గొన్నారు.




# బారెగూడ సమస్యలకు పరిష్కారం చూపండి....

## మండల సమావేశంలో సర్పంచ్ వేణుగోపాల్ గళం...

సిర్పూర్ కాగజ్‌నగర్,ప్రతినిధి :

సెప్టెంబర్ 18 (ప్రజావీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజనగర్ మండలం బారెగూడ గ్రామ పంచాయతీ పరిధిలో నెలకొన్న కీలక సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని సర్పంచ్ కోట వేణుగోపాల్, మండల సర్వసభ్య సమావేశంలో అధి కారులను కోరారు. ప్రజలు, విద్యా ర్థులు ఎదుర్కొంటున్న సమస్యల ను సమావేశం దృష్టికి తీసుకువచ్చి, పెం డింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు వెంటనే మంజూరులు కల్పించాలని డిమాండ్ చేశారు. శివపూర్ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిం ది.. ప్రమాదం జరగకముందే కొత్త భవనం నిర్మించాలి అని సర్పంచ్ స్పష్టం చేశారు. పాత భవనంలో విద్యా ర్థులు చదువుకోవడం ప్రమాదకరంగా మారిందని, ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు చేపట్టడం కాకుండా ముందస్తుగానే నూతన పాఠశాల భవనాన్ని మంజూరు చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అధికారుల ను కోరారు.అదేవిధంగా బారెగూడ గ్రామ పంచాయతీకి నూతన పంచా యతీ భవనం మంజూరు చేయాలని కోరారు. గ్రామ అభివృద్ధి, పాలనకు అవసరమైన భవనం లేక ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలి పారు. బారెగూడ--కాగజ్‌నగర్ బీటీ రహదారి రెన్యువల్ పనులు వెంటనే చేపట్టాలి అని సర్పంచ్ కోరారు. రహదారి పరిస్థితి కారణంగా ప్రజలు రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, ఈ అంశాన్ని గత మండల సమావేశాల్లోనూ అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు గుర్తుచేశారు. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు స్పం దించి పనులకు మంజూరులు కల్పిం చాలని కోరారు. గ్రామంలో విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, దీంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలిపారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం సంబంధిత అధికారు లు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో



ఉంచుకుని ఇప్పటికే పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సమస్యలకు ఇకనైపరిష్కారం చూపాల ని, మంజూరులు కల్పించి అభివృద్ధి పనులను వేగంగా ప్రారంభించాలని సర్పంచ్ వేణుగోపాల్ సమావేశంలో గట్టిగా కోరారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దండే విఠల్, గ్రంథాలయ చైర్మన్ అనిల్, డీఎల్‌పీఓ హరిప్రసాద్, మండల ప్రత్యేక అధికారి మనోహర్, ఎంపీడీఓ ఉజ్వల్ కుమార్, ఎమ్మార్వో మధుకర్, మండలంలోని సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# సర్ హియరింగ్ వేగవంతం చేయాలి





## - ఓటర్ల ధృవపత్రాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలి

## - భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 18

(ప్రజా వీక్షణ):

సర్ ప్రక్రియలో ఓటు కోల్పోయిన ఓటర్లకు నోటీసులు స్వీకరిస్తున్న హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కొత్తగూడెం తాహసిల్దార్ కార్యాలయంను ఆకస్మికంగా సందర్శించి హియరింగ్ ప్రక్రియను క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈనెల 22వ తేదీ ఈ హియరింగ్ ప్రక్రియకు చివరి గడువు కావున వేగవంతం పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని తాహసిల్దార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతిష్టాత్మకంగా ఎంపిక చేసిన కొత్తగూడెం మండలంలోని పీఎంశ్రీ పథకంలో కొనసాగుతున్న కూలీలైన్ ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ సందర్శించారు. పాఠశాలలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తుండగా ఆరవ తరగతిలో ఇంగ్లీష్ సబ్జెక్టు పై పాఠ్యాంశాల్లో ప్రావీణ్యం ఏ విధంగా ఉంది అని విద్యార్థులతో చదివించి క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రణాళిక బద్ధంగా క్రమశిక్షణతో విద్యార్థులకు విద్యాబోధన చేయాలని ఇంగ్లీష్ తోపాటు అన్నీ సబ్జెక్టులల్లో రాణించేలా కృషి చేయాలని ఉపాధ్యాయుడు హరిబాబుకు సూచించారు. అనంతరం పాఠశాలలో ఉన్న వంటశాలను పరిశీలించి 160 మంది విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలు కూర పప్పు అన్నం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న పథకంలో పౌష్టికాహారం అందిస్తుందని అవి విద్యార్థులకు అందేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాలు రాథోడ్ చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలకు త్రాగునీరు వసతులు ఏమున్నాయని ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథతో పాటు బయటనుంచి మినరల్ వాటర్ విద్యార్థుల త్రాగునీరు కోసం అందుబాటులో ఉంచామని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. అదేవిధంగా పాల్వంచ ఏరియా ఆసుపత్రి ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ అంకిత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య కార్యక్రమాలు సకాలంలో రోగులకు అందించాలని అందిస్తున్న వైద్య సేవలను ఆసుపత్రి సూపరిడెంటెంట్ డాక్టర్ ముక్కటేశ్వరరావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న మెయిల్ వార్డు ఫిమేల్ వార్డు ఎమర్జెన్సీ వార్డు క్యాజువా లిటీ డయాలసిస్ సెంటర్ బ్లడ్ స్టోరేజ్ యూనిట్ ఆపరేషన్ థియేటర్ లను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా ఐపీ విభాగంలో రికార్డులను పరిశీలించి ఈ రోజు ఎన్ని జ్వరాల కేసులు నమోదయాయని అడి గి తెలుసుకున్నారు. 17 జ్వరాలు నమోదైన రోగులకు అడ్మిట్ చేసుకొని చికిత్స అందిస్తున్నటట్లు జిల్లా కలెక్టర్ కు సిబ్బంది తెలియజేశారు. ఆస్పత్రిలో వార్డుల్లో పరిశీలిస్తున్న నేపథ్యంలో ఒక బెడ్ పై ఇద్దరు రోగులు ఉండడానికి గమనించిన జిల్లా కలెక్టర్ వైద్య అధికారులను ఆరాతీశారు. ఆసుపత్రిలో 80 బెడ్లను ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని మరో 50 బెడ్లను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ను సూపర్డెంటెంట్ కోరారు. అదేవిధంగా ఆస్పత్రిపై మరో అంతస్తు నిర్మాణానికి సహకరించాలని తెలిపారు. సంబంధిత ఇంజనీరింగ్ విభాగాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేస్తే పరిశీలిస్తానని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం పొందేలా భరోసా కల్పించేలా సేవలు విస్తృతం చేయాలని వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో జూలూరుపాడు మండలానికి చెందిన కొంతమంది రోగి కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఆవరణలో జిల్లా కలెక్టర్ తో స్వయంగా మాట్లాడారు. జూలూరుపాడు మండలంలో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. పరిశీలిస్తానని పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని సూపరిడెంటెంట్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ఆసుపత్రి ఆర్ఎంఓ సోమరాజు దొర, రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంపులో ధర్మాస్పత్రి మరుగుదొడ్లు

## - దుర్వాసనతో సతమతం

## - వాష్ రూమ్స్ సరిగ్గా లేక ఇబ్బందులు

## - జల సమస్య తాకిడి..శాశ్వత పరిష్కారం అయ్యేనా?

## - వైద్యశాల వార్డుల్లో కుక్కల సంచారం

## - పారిశుద్ధ్యన్ని మరింత మెరుగుపరచాలి

## - సౌకర్యాలతో పాటుగా వైద్యులను నియమించాలి

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 18(ప్రజా వీక్షణం):

ఈ పెద్ద ఆసుపత్రి మరుగుదొడ్లు చూస్తే.. కొత్త జబ్బు గ్యారెంటీగా వస్తుందని పలువురు సందర్శకులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపించడం విమర్శలకు తావిస్తుంది. ఉన్న రోగాన్ని తగ్గించుకునేందుకు ఆసుపత్రికి వస్తే.. కొత్త రోగం అంటుకునే వాతావరణం కనిపిస్తుందని ప్రజలకు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక దిక్కు ప్రభుత్వం వైద్య సేవలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చెబుతున్న.. ఇక్కడ మాత్రం జిల్లా పెద్ద ఆసుపత్రికి సమస్యల తాకిడి ఎక్కువైంది. ఆస్పత్రిలో పారిశుద్ధ్య విభాగంపై.. సరైన పర్యవేక్షణ లేని కారణంగానే మరుగుదొడ్లు అద్వానంగా కనిపించడంతోపాటుగా.. ఇతర సమస్యలతో పేషెంట్లు సందర్శకులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ దవాఖాన సమస్యల వలయంగా మారింది. బయట నుంచి చూస్తే అందంగా కనిపిస్తున్నా లోపల మాత్రం వసతుల లేమితో కొట్టుమిట్టాడుతున్నది. దీంతో రోగులతోపాటు పేషెంట్లతో ఉండే వారు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా ఈ ధర్మాస్పత్రికి నీళ్ల కొరత తీవ్రంగా ఉంది. అయితే ఈ సమస్యను కేవలం తాత్కాలిక పరిష్కారం చూపే చర్యలు చేపట్టకుండా శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సందర్శకులు డిమాండ్ చేస్తున్నారు. నీటి వసతి సక్రమంగా లేక ఆసుపత్రిలో ఉండే మరుగుదొడ్లు గబ్బు కొడుతున్నాయి. నీటి కొరత కారణంగా అనేకమంది బయట నుండి నీళ్లను కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. లూజ్ వాటర్ తో లీటర్ కు ఐదు రూపాయలు వసూలు చేయడంతో ఆర్థిక భారం పడుతుంది. ఇదిలా ఉంటే ఆస్పత్రిలో ఎక్కడ పడితే అక్కడ కుక్కలు సంచరిస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ కుక్కలు ఆవరణలో అటు ఇటు తిరుగుతుండడం వల్ల వైద్య సిబ్బందికి సందర్శకులకు అసౌకర్యంగా మారింది. పెద్ద ఆస్పత్రిలో ప్రధాన సమస్యలను పాలకులు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.













# హమారా ప్రసాద్ ను శాశ్వతంగా జైల్లోనే ఉంచాలి

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 18

(ప్రజా వీక్షణం):

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానపరిచిన హమారా ప్రసాద్ ను కఠినంగా శిక్షిస్తూ శాశ్వతంగా జైల్లోనే ఉంచాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలో హమారా ప్రసాద్(ఆవారా ప్రసాద్) అరెస్టుపై హర్షాతిరేకాలతో స్పందిస్తూ శుక్రవారం స్వీట్లు పంపిణీ చేసుకొని ఒకరికొకరు సంతోషాన్ని పం చుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తలు మాట్లాడుతూ భవిష్యత్తు లో మత కుల విద్వేషక చర్యలు పునరా వృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రతిష్టను భారత రాజ్యాంగాన్ని అప్రతిష్ట పాలు కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. తొలుత భారతరత్న అంబేద్కర్ చిత్రపటానికి ముఖ్య అతిథులు అందరూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలి అనే నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పాల్వంచల కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జే బి శౌరి, జై భారత్ భీమ్రావు పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రా కామేష్, అభ్యుదయ వాది సామాజిక వాది అంబేద్కర్ పూలే వాది టీజేఎస్ నాయ కులు మల్లెల రామనాథం, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలిగంటి శ్రీనివాస్, టి ఈ ఏ ఎం రాష్ట్ర కన్వీనర్ దాసరి రమేష్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కురిమెళ్ళ శంకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంతోటి పాల్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దాల మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు జర్పుల ఉపేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తిని రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ అంబేద్కర్ సంఘ నాయకులు ఎం.పురుషోత్తం, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా నాయకురాళ్లు మునీల రాజ్, బడికల పుష్పలత, బద్దం స్వర్ణలత ,సామాజిక అభ్యుదయవాదులు, వివిధ సంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘ రాష్ట్ర మైనార్టీ నాయకులు సల్మాన్ ఖాన్ తోత, అంబేద్కర్ సంఘ జిల్లా నాయకులు రాజేశ్వరరావు, శెట్టి కమలాకర్, అంబేద్కర్ సంఘ నాయకులు సూరం వరప్రసాద్, రామిళ్ళ మధుబాబు, ఇల్లంగి తిరుపతి, అంతటి రాజు, టి.సువర్ణ బాబు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ వి.అనిల్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు మద్దెల ఆదర్శ్, ప్రధాన కార్యదర్శి కేదాసి కిరణ్, వంశీ, రమేష్, మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.









# స్వచ్ఛతతోనే స్వచ్ఛ భారత్.. అభివృద్ధితోనే వికసిత భారత్

చందర్లపాడు సెప్టెంబర్ 18 (ప్రజా వీక్షణం )

ఎన్టీఆర్ జిల్లాచందర్లపాడు స్వచ్ఛతను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినప్పుడే స్వచ్ఛ భారత్--వికసిత భారత్ లక్ష్యం సాకారమవుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. చందర్లపాడు టౌన్‌లోని తునికిపాటి ఫంక్షన్ హాల్ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛత 2026 సహభాగ్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతలో స్వచ్ఛ భారత్.వికసిత భారత్ నినాదంతో నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ శా జాయింట్ కలెక్టర్ ఇలెఖ్య జిల్లా అధికారులు, కూటమి నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే సౌమ్య పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉండేందుకు ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.అనంతరం తునికిపాటి ఫంక్షన్ హాల్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛతతో పాటు పచ్చదనం పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని భవిష్యత్ తరాలకు అందించగలమని సౌమ్య తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమంతో పాటు స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని ఆమె పేర్కొన్నారు.



# నీటి ముప్పు ముంచుకొస్తోందా?

(హెచ్. ప్రతాప్)

చెరువుల్లో నీరు తగ్గుతోంది.. జలాశయాల్లో నిల్వలు పడిపోతున్నాయి.. భూగర్భ జలమట్టాలు ఒత్తిడికి గురవుతున్నాయి. మరోవైపు వర్షపాతం పరిస్థితిపై ఎల్‌నినో ప్రభావం ఆందోళన కలిగిస్తోంది. ఇవన్నీ విడివిడిగా కనిపించే పరిణామాలే అయినా, కలిపి చూస్తే తెలంగాణకు ముందున్న జల సవాలును స్పష్టంగా సూచిస్తున్నాయి. నీటి కొరత వచ్చాక స్పందించడం కంటే.. కొరత రాకముందే సిద్ధం కావాల్సిన సమయం ఇది. సెప్టెంబరు 17 నాటికి కృష్ణా, గోదావరి బేసిన్లలోని జలాశయాల మొత్తం ప్రత్యక్ష నీటి నిల్వ సామర్థ్యం 585 టీఎంసీలు కాగా, అందులో 241 టీఎంసీల నీరే ఉన్నట్లు తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గత ఏడాది ఇదే సమయానికి 497 టీఎంసీల నిల్వ ఉండటం పరిస్థితిలో వచ్చిన మార్పును తెలియజేస్తోంది. ఈ తేడా కేవలం గణాంకం కాదు.. రాబోయే నెలల్లో సాగు, తాగునీరు, పర్యావరణంపై పడే ఒత్తిడికి ముందస్తు సంకేతం. నీటి లభ్యత తగ్గితే మొదటి ప్రభావం వ్యవసాయంపైనే ఉంటుంది. సాగునీటి విడుదలలో అనిశ్చితి పెరిగితే రైతులు పంటల ఎంపికను మార్చుకోవాల్సి రావచ్చు. అధిక నీరు అవసరమయ్యే పంటల స్థానంలో తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించడం, సూక్ష్మ సేద్య పద్ధతులను విస్తరించడం, ప్రతి ప్రాంతానికి అందుబాటులో ఉన్న నీటికి అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించడం అవసరం. పట్టణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత సంక్లిష్టం కావచ్చు. ముఖ్యంగా హైదరాబాద్ విస్తరిస్తున్న కొద్దీ తాగునీటి డిమాండ్ పెరుగుతోంది. జలాశయాలపై ఒత్తిడి పెరిగితే భూగర్భజలాలపై ఆధారపడటం కూడా పెరుగుతుంది. ఇప్పటికే అధికంగా వినియోగిస్తున్న ప్రాంతాల్లో ఇది భవిష్యత్తులో తీవ్రమైన సమస్యగా మారే అవకాశం ఉంది. అందుకే వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భ జలాల పునర్భరణను పెంచడం, శుద్ధి చేసిన నీటిని అవసరమైన చోట పునర్వినియోగించడం తప్పనిసరి. తెలంగాణకు చెరువులు సంప్రదాయ జల వనరులు. కానీ ఆక్రమణలు, పూడిక, కాలుష్యం, సహజ నీటి ప్రవాహ మార్గాల మూసివేత వంటి సమస్యలతో వాటి సామర్థ్యం తగ్గుతోంది. ప్రతి చెరువును కేవలం అందాల ప్రదేశంగా కాకుండా జలభద్రతలో భాగంగా చూడాలి. గ్రామీణ ప్రాంతాల్లో చెరువుల పునరుద్ధరణ, పట్టణాల్లో వర్షపు నీటి సంరక్షణకు కఠినమైన అమలు అవసరం. రాష్ట్రం ముందుగానే జల బడ్జెట్ రూపొందించుకోవాలి. రాబోయే వేసవి తాగునీటి అవసరాలు, సాగునీటి అవసరాలు, పారిశ్రామిక అవసరాలను అంచనా వేసి అందుబాటులో ఉన్న నీటికి అనుగుణంగా ప్రాధాన్య క్రమం నిర్ణయించాలి. ప్రతి చుక్క నీటికి లెక్క ఉండాలి. ఎల్‌నినో ప్రభావం ఎంతకాలం కొనసాగుతుందో మన చేతుల్లో లేదు. వర్షాన్ని ఆదేశించలేం. కానీ వచ్చిన నీటిని నిల్వ చేసుకోవడం, వృథాను అరికట్టడం, భవిష్యత్తు అవసరాలను ముందుగానే అంచనా వేయడం మాత్రం మన చేతుల్లోనే ఉంది. నీటి కొరత వచ్చిన తర్వాత చర్యలు కాదు.. కొరత రాకముందే ప్రణాళిక. తెలంగాణ జల భద్రతకు ఇదే ఇప్పుడు అసలు అవసరం.

## స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత సమావేశంలో పాల్గొన్న కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు (నాగు)

**కుక్కునూరు సెప్టెంబర్ 18 (ప్రజా వీక్షణం)**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతలో భాగంగా పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు (నాగు) పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏలూరు పార్లమెంట్ ఎన్నికల పరిశీలకురాలు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఒక కుటుంబంలా పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి తరపున ఎవరు పోటీ చేసినా వారి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొట్టు రామారావు, పలువురు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నాయకులు, సమూహ, ప్రమాణ, కేంద్రాల బాధ్యులు, జిల్లా పార్టీ కమిటీ సభ్యులు, సహకార సంఘాల అధ్యక్షులు, నీటి సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక చవితి సందర్భంగా మండపాల వద్ద నిర్వహించిన అన్న ప్రసాద వితరణ

### -- భక్తులతో కలిసి అన్న ప్రసాదం స్వీకరణ.. మండపాల నిర్వాహకులకు అభినందనలు

### -- పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

**బోయిన పల్లి: సెప్టెంబర్,18 (ప్రజా వీక్షణం)**

వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న నేపథ్యంలో ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్ డివిజన్ల పరిధిలోని పలు వినాయక మండపాల వద్ద నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాల్లో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించిన ముద్దం నర్సింహ యాదవ్ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం భక్తులతో కలిసి అన్న ప్రసాదం స్వీకరించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా మండపాల వద్దకు వచ్చిన భక్తులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ ఉత్సవాల నిర్వహణ, భక్తుల సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే మండపాల నిర్వాహకులు, యువజన సంఘాల సభ్యులతో మాట్లాడి ఉత్సవాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్న తీరును తెలుసుకున్నారు. భక్తి కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజలకు సేవ చేయడం అభినందనీయమని నిర్వాహకులను ఆయన అభినందించారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, ఐక్యత, సేవాభావం, సోదరభావాన్ని చాటేలా కొనసాగాలని ముద్దం నర్సింహ యాదవ్ ఆకాంక్షించారు. ఆయా మండపాల వద్ద భక్తులతో కలిసి ఆయన పాల్గొనడంతో ఉత్సవ వాతావరణం మరింత సందడిగా మారింది.



## క్రెడిట్ ప్లాన్ పురోగతిపై సమీక్ష

**ఉమ్మడి వరంగల్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18: (ప్రజా వీక్షణం న్యూస్)**

జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో వార్షిక క్రెడిట్ ప్లాన్ -2026 జూన్ త్రైమాసికం వరకు సాధించిన పురోగతిపై శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్షించారు. జిల్లాలో ప్రాధాన్యతా రంగా లకు రూ.8,640.53 కోట్ల వార్షిక లక్ష్యానికి గాను జూన్ నాటికి రూ.2,228. 47 కోట్ల రుణాలు అందించి నట్లు అధికారులు తెలిపా రు. విద్యా రుణాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి రుణాల మంజూ రులో సహకరించాలని బండా ప్రకాశ్ సూచించా రు. రైతులు, లబ్ధిదారులకు సకాలంలో బ్యాంకింగ్ సేవ లు అందిస్తూ నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాల ని కలెక్టర్ సత్య శారద బ్యాంకర్లను ఆదేశించారు. మహిళా స్వయం సహాయ క సంఘాలకు రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. సమావేశం లో అదనపు కలెక్టర్లు ఎల్.కిషోర్ కుమార్, వై.వి.గణేష్, జడ్పీ సీఈఓ వసంత, బ్యాంకర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.






# అసెంబ్లీ సాక్షిగా భూములపై వచ్చిన ఆరోపణలకు కేసీఆర్ సమాధానం చెప్పాలి

### --:కేసీఆర్ మౌనం అనుమానాలకు తావిస్తోంది: కాంగ్రెస్ అధికార ప్రతినిధి మదన్ మోహన్

**బాలానగర్ : సెప్టెంబర్ 18 (ప్రజా వీక్షణం)**

తెలంగాణ అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన భూములు, భూవ్యవహారాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలపై కేసీఆర్ వాస్తవాలతో సమాధానం చెప్పాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి మదన్ మోహన్ డిమాండ్ చేశారు. అసెంబ్లీలో సెప్టెంబర్ 16న 22-ఏ నిషేధిత భూముల అంశంపై జరిగిన చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎర్రవల్లి ప్రాంతంలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు సంబంధించిన భూములపై విచారణకు ఆదేశించారు. సుమారు 700 ఎకరాల భూముల విషయంలో ప్రభుత్వ భూమి ఎంత ఉందనే అంశాన్ని పరిశీలించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్లు వార్తా సంస్థలు నివేదించాయి. ఈ నేపథ్యంలో మదన్ మోహన్ మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి కుటుంబానికి చెందిన భూములపై ముఖ్యమంత్రి అసెంబ్లీ వేదికగా ప్రశ్నలు లేవనెత్తినప్పుడు, వాటికి సంబంధించి వాస్తవాలను ప్రజల ముందుంచాల్సిన బాధ్యత ఉందన్నారు.

**-- ఆరోపణలు అవాస్తవాలైతే ఆధారాలతో ఖండించాలి.....**

ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలు వాస్తవం కాదని కేసీఆర్ భావిస్తే, వాటిని బహిరంగంగా ఖండించాలని మదన్ మోహన్ కోరారు. భూముల విషయంలో ఎలాంటి అక్రమాలు జరగలేదని భావిస్తే ప్రభుత్వ రికార్డులు, ఎన్నికల అఫిడవిట్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు తదితర ఆధారాలను ప్రజల ముందుంచి వాస్తవాలను స్పష్టం చేయాలని అన్నారు. “కేసీఆర్ కుటుంబంపై వచ్చిన ఆరోపణలు అవాస్తవాలైతే ఆధారాలతో ఖండించాలి. మౌనం వహించడం ద్వారా ప్రజల్లో అనుమానాలకు అవకాశం ఇవ్వకూడదు” అని మదన్ మోహన్ పేర్కొన్నారు.

**22-ఏ భూములపై విచారణ అవసరం**

రాష్ట్రంలో 22-ఏ నిషేధిత జాబితాలోకి చేరిన భూములపై కూడా ప్రభుత్వం విచారణ చేపడుతున్న నేపథ్యంలో నిజానిజాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. నిషేధిత జాబితాలో నిజమైన ప్రైవేటు భూములు చేరినట్లయితే వాటి సమస్యలను పరిష్కరించడంతో పాటు, ప్రభుత్వ, అసైన్డ్, వివాదాస్పద భూముల విషయంలో చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని కోరారు. 22-ఏ భూముల సమస్యపై ప్రభుత్వం సర్వేలు, పరిశీలనలు చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించిన విషయం తెలిసిందే. నిషేధిత జాబితాలో ఉన్న నిజమైన భూముల హక్కుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి గతంలోనూ ప్రకటించారు.



**-- ధరణి, భూ రికార్డులపైనా స్పష్టత ఇవ్వాలి..........**

గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల నిర్వహణ, ధరణి వ్యవస్థ, ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, వివాదాస్పద భూములకు సంబంధించి తీసుకున్న నిర్ణయాలపై ప్రజలకు పూర్తి వివరాలు తెలియాల్సిన అవసరం ఉందని మదన్ మోహన్ అన్నారు. భూముల విషయంలో ఎవరి హయాంలో తప్పు జరిగినా విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు సమాధానం చెప్పడంతో పాటు, ప్రభుత్వం కూడా నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందన్నారు. ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి ఆరోపణలను బీఆర్ఎస్ నేతలు ఖండిస్తూ ప్రతిగా రేవంత్‌రెడ్డి కుటుంబ భూములపై కూడా ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చినట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి.

**-- వాస్తవాలు ప్రజలకు తెలియాలి”**

“తెలంగాణ ప్రజలకు భూముల వ్యవహారంలో అసలు నిజాలు తెలుసుకునే హక్కు ఉంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు సమాధానం చెప్పాలి. ప్రభుత్వం సమగ్ర విచారణ ద్వారా వాస్తవాలను తేల్చాలి. ఎవరు తప్పు చేసినా చట్టం ముందు సమానమే” అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి మదన్ మోహన్ స్పష్టం చేశారు. గమనిక: పై వార్తలో కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన భూములపై ఉన్న అంశాలను ఆరోపణలు/విచారణ అంశాలుగానే పేర్కొంటున్నాం. అధికారిక విచారణ నివేదిక లేదా న్యాయపరమైన తుది నిర్ణయం వెలువడే వరకు వాటిని నిర్ధారిత వాస్తవాలుగా పరిగణించరాదు.

# గణేష్ మండళ్లకు బహుమతుల ప్రదానం







**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18 (ప్రజా వీక్షణం న్యూస్)**

చత్రపతి శివాజీ మహారాజ్ అసోసియేషన్ ఆధ్వర్యం లో హనుమకొండ ప్రాంతంలోని గణేష్ మండళ్లను కమిటీ సభ్యులు సందర్శి స్తున్నారు. గణేష్ నవరాత్రు ల సందర్భంగా విగ్రహ ప్రతిష్ఠ, ఉత్సవాల నిర్వహణ తీరును పరిశీలిస్తూ మండ ళ్ల వివరాల ను సేకరిస్తున్నారు. మండళ్లకు లభిస్తున్న విశేష స్పందనపై కమిటీ సభ్యులు నిర్వాహకులను అభినందించారు. ఉత్తమంగా విగ్రహ ప్రతిష్ఠ, ఉత్సవ కార్యక్రమాలను నిర్వహిం చిన మండళ్లను ఎంపిక చేసి సోమవారం బహుమ తులు అందించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపా రు. మూడు కేటగిరీల్లో ప్రథమ, ద్వితీయ ,తృతీయ బహుమతులు ఇవ్వడంతో పాటు మరో 40 విగ్రహ మండళ్లకు ప్రోత్సాహక బహుమతులు అందించ నున్నట్లు వెల్లడించారు. హనుమకొండ ప్రాంతం లో తమ గణేష్ మండలిని కమిటీ సభ్యులు సందర్శిం చలేకపోతే, నిర్వా హకులు సంబంధిత ఫోన్ నంబర్‌కు సమాచారం అందిస్తే మండలిని సందర్శించి వివరాలు సేకరిస్తామని తెలిపారు. చత్రపతి శివా జీ మహారాజ్ అసోసియేషన్ చైర్మ న్ తాడిశెట్టి క్రాంతికుమార్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఈ కమిటీలో అధ్యక్షుడు జూగంటి రవీందర్, ఉపాధ్యక్షులు రాసమల్ల శ్రీనివాస్, నారాయణగిరి రాజు, ప్రధాన కార్యదర్శి నలబాల రవికుమార్, సంయుక్త కార్యదర్శులు పెద్దోజు వెంకటచారి, నలు బోల సంజయ్, కోశాధికారి ఎతుపతి నితిన్ తదితరు లు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18 (ప్రజా వీక్షణం న్యూస్)**

హసన్‌పర్తి మండలం ఎల్లా పూర్ గ్రామంలోని శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయం లో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సంఘం గ్రామ అధ్యక్షుడు శ్రీపెల్లి ప్రవీణ్ కుమార్ (పులి) ఆధ్వర్యంలో విశ్వ కర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విశ్వధర్మం సత్యం, ధర్మం, ప్రేమ, మానవత్వం, సమానత్వానికి ప్రతీక అన్నారు. వృత్తులు, నైపుణ్యాలు, శిల్ప సంప్ర దాయాలను కాపాడుతూ యువత విద్య, నైపుణ్యా భివృద్ధి వైపు ముందుకు సాగాలని పిలుపునిచ్చా రు. కార్యక్రమంలో సంఘ నాయకులు వెలిశోజు శ్రీరామ్, బుచ్చయ్య చారి, సునీల్ చారి, కొడార్ల శ్రీనివాస్, వెంకటేశ్వర చారి, రవీంద్ర చారి తదితరులు, గ్రామస్తులు, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# సురక్షిత్ జిల్లానే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18 (ప్రజా వీక్షణం న్యూస్)**

హెచ్ఐవీ, ఎయిడ్స్ నిర్మూ లనకు విస్తృత అవగాహన కల్పించడంతోపాటు ముందస్తు పరీక్షలు, సకా లంలో చికిత్స అందేలా అధికారులు సమన్వయం తో పనిచేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. హెచ్ఐవీ, టీబీ, ఎస్‌టీఐ, రక్తదానంపై అవగాహన కల్పించేందుకు ఐడీఓసీ నుంచి నిట్ హను మకొండ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించా రు. యువతలో హెచ్ఐవీ, ఎయిడ్స్, ఎస్‌టీఐలపై అవగాహన పెంచి జిల్లాను ‘సురక్షిత్ జిల్లా’గా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య మాట్లాడుతూ గర్భిణీలు మూడు త్రైమా సికాల్లో హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలని సూచిం చారు. హెచ్ఐవీపై సమా చారం కోసం 1097కు కాల్ చేయవచ్చన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, నీరసం వంటి లక్షణాలు ఉంటే టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాల ని సూచించారు. కార్యక్ర మంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతి నిధులు, కళాజాత బృందం తదితరులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# వినాయక చవితి సందర్భంగా మండపాల వద్ద నిర్వహించిన అన్న ప్రసాద వితరణ

-- భక్తులతో కలిసి అన్న ప్రసాదం స్వీకరణ.. మండపాల నిర్వాహకులకు అభినందనలు

-- పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

బోయిన పల్లి: సెప్టెంబర్,18 (ప్రజా వీక్షణం)

వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న నేపథ్యంలో ఓల్డ్ బోయిన్‌పల్లి, హస్మత్‌పేట్ డివిజన్ల పరిధిలోని పలు వినాయక మండపాల వద్ద నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాల్లో ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించిన ముద్దం నర్సింహ యాదవ్ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం భక్తులతో కలిసి అన్న ప్రసాదం స్వీకరించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా మండపాల వద్దకు వచ్చిన భక్తులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ ఉత్సవాల నిర్వహణ, భక్తుల సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే మండపాల నిర్వాహకులు, యువజన సంఘాల సభ్యులతో మాట్లాడి ఉత్సవాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్న తీరును తెలుసుకున్నారు. భక్తి కార్యక్రమాలతో పాటు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజలకు సేవ చేయడం అభినందనీయమని నిర్వాహకులను ఆయన అభినందించారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, ఐక్యత, సేవాభావం, సోదరభావాన్ని చాటేలా కొనసాగాలని ముద్దం నర్సింహ యాదవ్ ఆకాంక్షించారు. ఆయా మండపాల వద్ద భక్తులతో కలిసి ఆయన పాల్గొనడంతో ఉత్సవ వాతావరణం మరింత సందడిగా మారింది.



# కమ్మవారిపాలెంలో మొక్కలు నాటిన బీజేపీ నేతలు

నందిగామ, సెప్టెంబర్ 18 ప్రజా వీక్షణం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదిన వేడుకల్లో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా నందిగామ మండలం కమ్మవారిపాలెం అంగన్‌వాడీ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. నందిగామ మండల రూరల్ అధ్యక్షుడు గంట వెంకట్రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటి వాటికి నీరు పోశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని నాయకులు సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించి, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. మొక్కలు నాటడం కేవలం కార్యక్రమానికే పరిమితం కాకుండా వాటి సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని నాయకులు కోరారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో విరివిగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా వైస్ ప్రెసిడెంట్ దేవరకొండ రమాదేవి, మండల ఇన్‌చార్జ్ గోనెల సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు కొంగర రమేష్, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, పార్టీ అధ్యక్షుడు కిలారు రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వినాయకుని పూజలో పాల్గొన్ననాయకులు..

దేవరకద్ర సెప్టెంబర్ 18 ప్రజా వీక్షణం

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ఐదవ రోజు శుక్రవారం రాత్రి నాయకులు భక్తి శ్రద్ధతో పూజా కార్యక్రమాలు చేశారు. గణపతి ఆశీర్వాదంతో ప్రజలు అందరు కూడా క్షేమంగా ఉండాలని నాయకులు కోరారు. ఈ పూజా కార్యక్రమంలో రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



# యువతకు ఉపాధి.. భవిష్యత్తుకు భరోసా

పారదర్శక ఉద్యోగ నియామకాలు.. నైపుణ్యాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు

తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి)

తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజా వీక్షణం)

యువత భవిష్యత్తుకు భరోసా కల్పించడంతో పాటు వారికి మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) అన్నారు. యువత భవితకు భరోసా కార్యక్రమాన్ని స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నిర్వహణలో తీవ్రపారదర్శకత లోపం ఉందన్నారు. నోటిఫికేషన్ జారీలో జాప్యం, పరీక్షల నిర్వహణలో అక్రమాలు, ప్రశ్నా పత్రాల లీకేజీలు, కోర్టు కేసుల కారణంగా ఉద్యోగాలు భర్తీ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోవడంతో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత విలువైన సమయాన్ని కోల్పోయిందని విమర్శించారు. ఉద్యోగం కోసం చదువుతున్న ప్రతి యువకుడికి పరీక్షలపై నమ్మకం ఉండాలని, నియామక ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు, లీకేజీలకు అవకాశం లేకుండా పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏపీపీఎస్సీని ప్రక్షాళన చేసి, జాబ్ క్యాలెండర్‌కు అనుగుణంగా ఉద్యోగ నియామకాలను ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త పెట్టుబడులు, పరిశ్రమలను ఆకర్షించడం ద్వారా యువతకు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటు రంగంలోనూ విస్తృత అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఐటీ, పరిశ్రమలు, వివిధ ప్రైవేటు రంగాల్లో యువత నైపుణ్యాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకుని భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆకాశపు స్వామి, గురుజు సూరిబాబు, ముత్యాల సత్యనారాయణ, పద్మనాభుని మురళి, ముప్పిడి రమేష్, శ్రీరాముల విజయలక్ష్మి, సూర్పన వెంకటరావు, అలపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






# చెరువులు, నాలాల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18 (ప్రజా వీక్షణం న్యూస్)

వరంగల్, హనుమకొండ జిల్లాల పరిధిలోని చెరువు లు, కుంటలు, నాలాల పరి రక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలె క్టర్, కుడా వైస్ చైర్ పర్సన్ చాహత్ బాజ్ పాయ్ అధి కారులను ఆదేశించారు. ఖిలా వరంగల్‌లోని గుండు చెరువు వద్ద శుక్రవారం నిర్వహించిన చెరువుల పరిరక్షణ కమిటీ సమావే శంలో చెరువులు, కుంట లు, నాలాల ప్రస్తుత పరి స్థితి, పరిరక్షణ చర్యలపై వివిధ శాఖల అధికారుల తో సమీక్షించారు. చెరువు లు, కుంటలు, నాలాలను నోటి ఫై చేసే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, ఎఫ్‌టీఎల్ మార్కింగ్‌తో పాటు చెరువు శిఖాలు ఆక్రమణలకు గురికాకుం డా క్షేత్రస్థాయిలో గుర్తించి పరిరక్షించాలని సూచిం చారు. ప్రతి నాలాకు ఇరిగే షన్ అధికారులు ఫీల్డ్ రిపోర్టు అందజేయాలని, నాలా కన్వర్షన్ సమయం లో అధికారులు క్షేత్రస్థాయి లో పరిశీలన చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీసీపీ దార కవిత, డీఎఫ్ఓ బి.నిఖిత, కుడా అధికారులు, డీఆర్వో విజయలక్ష్మి, ఆర్డీవో సుమ, ఇరిగేషన్ అధికారులు, తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.






# వెదురును పెంచుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18 (ప్రజా వీక్షణం న్యూస్)

వెదురు పర్యావరణ పరి రక్షణతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, ఆర్థికా భివృద్ధికి దోహదపడే విలు వైన సహజ వనరు అని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రపంచ వెదురు దినోత్సవం సంద ర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్ర మంలో ఆమె మాట్లాడారు. వెదురు వేగంగా పెరిగే పునరుత్పాదక వనరుగా, కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి పచ్చదనాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. నేల కోతను నివారించడం తో పాటు జీవవైవిధ్య పరిరక్షణకు దోహదపడు తుందన్నారు. బుట్టలు, చాపలు, ఫర్నిచర్, గృహో పకరణాలు తదితర ఉత్ప త్తులను వెదురుతో తయా రు చేయవచ్చని, ప్లాస్టిక్‌కు పర్యావరణహిత ప్రత్యా మ్నాయంగా ప్రోత్సహిం చాలని సూచించారు. వెదు రు ఆధారిత హస్తకళలు, విలువ ఆధారిత ఉత్ప త్తుల ద్వారా కళాకారులు, మహిళా సంఘాలు, చిన్న వ్యాపారులకు ఉపాధి అవకాశాలు కల్పించ వచ్చన్నారు. "వెదురును పెంచుదాం..పచ్చదనాన్ని పెంచుదాం.. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిద్దాం..స్థిరమైన భవిష్యత్తును నిర్మిద్దాం" అని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్య క్రమంలో అదనపు కలెక్టర్లు ఎల్. కిషోర్ కుమార్, లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, జడ్పీ సీఈఓ వసంత, పశుసంవ ర్ధక శాఖ అధికారి బాలాజీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# గణపతి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్..

దేవరకద్ర సెప్టెంబర్ 18 ప్రజా విక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక తాయమ్మ కాలనీలో ఏర్పాటుచేసిన వినాయక ఉత్సవంలో కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు శుక్రవారం రాత్రి స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, గణపతికి ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు చేశారు. తదుపరి వారిని శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుటుంబ సభ్యులు అందరూ కూడా అలాగే మహిళలు పాల్గొన్నారు.





# అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న టిప్పర్ సీజ్ ఇద్దరిపై కేసు నమోదు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18 (ప్రజా వీక్షణం న్యూస్)

అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ తరలి స్తున్న టిప్పర్ లారీని హసన్‌పర్తి పోలీసులు సీజ్ చేసి, డ్రైవర్‌ను అదుపు లోకి తీసుకున్నారు. టిప్ప ర్ యజమానితో పాటు డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏఎస్ఐ ఆర్. మల్లికార్జున్ సిబ్బంది తో కలిసి శు క్రవారం సాయంత్రం పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ క్రమం లో నల్లగుట్ట వై-జంక్షన్ వద్ద గ్రావెల్ లోడ్‌తో వెళ్తున్న టిప్పర్‌ను తనిఖీ చేయగా, ఎలాంటి ప్రభుత్వ అనుమ తి పత్రాలు లేకుండా లదేల్ల గ్రామం నుంచి గ్రావెల్ తర లిస్తున్నట్లు గుర్తించారు. దీంతో టిప్పర్ డ్రైవర్ జంగి లి శ్రీను (39)ను అదుపు లోకి తీసుకుని, గ్రావెల్ లోడ్‌తో ఉన్న ాూా-39- ుచీ-8388 నంబర్ గల టిప్పర్‌ను స్వాధీనం చేసు కున్నారు. టిప్పర్ యజ మాని పెండ్యాల భిక్షపతి (48)పై కూడా కేసు నమో దు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వ అను మతులు లేకుండా అక్రమ మైనింగ్, గ్రావెల్ రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠి న చర్యలు తీసుకుంటామ ని హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ హెచ్చరించారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
19 శనివారం సెప్టెంబర్ 2026
9
www.prajaveekshanam.in

# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను పరిశీలించిన కలెక్టర్

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18 (ప్రజా వీక్షణం న్యూస్)

జిల్లాలో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసు పత్రి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ డా. సత్య శారద శుక్రవారం సంబంధి త అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం పనుల పురోగతిపై అధికా రులతో సమీక్ష నిర్వహించా రు. ఆసుపత్రి భవన నిర్మా ణం, మౌలిక వసతులు, విద్యుత్, పారిశుధ్యం తది తర పనుల పురోగతిని కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు. నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు.నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాల ని, ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించా రు. ఆసుపత్రి అందుబాటు లోకి వస్తే వరంగల్ జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ తెలిపా రు.ఈ సమీక్షలో ఎంజీఎం పర్యవేక్షకులు రాం కుమార్ రెడ్డి, జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజకుమార్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఆనందం, ఆర్అండ్బీ ఈఈ రాజేందర్, ఆర్డీఓ సుమ, ఎల్అండ్టీ ప్రాజెక్ట్ డైరెక్టర్ సర్వాణన్, తహసీల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# గణనాథులకు పూజలు చేసిన ఎమ్మెల్యే సోదరుడు..

దేవరకద్ర సెప్టెంబర్ 18 ప్రజా వీక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ పట్టణంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను శుక్రవారం రాత్రి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, సోదరుడు జి. భాస్కర్ రెడ్డి, సందర్శించి గణనాథుల దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయా వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, గణనాథునికి పుష్పా లు, పత్రి సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గణపతి ఆశీస్సులతో దేవరకద్ర నియోజక వర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయు రారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని వినాయక మండపాల నిర్వాహకులు, భక్తులు, యువతతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని, ఉత్సవాల నిర్వహణపై వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ, గణనాథుని ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం దేవరకద్ర పట్టణంలోని 6వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గాయపడిన విషయం తెలుసుకున్న జి. భాస్కర్ రెడ్డి, ఆయనను పరామర్శించి, వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. ఆపదలో ఉన్న కార్యకర్తలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మున్సిపాలిటీ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ యుగేందర్ రెడ్డి , మున్సిపాలిటీ కౌన్సిలర్లు గోపి మాధవి, దొబ్బలి అంజలి, కాంగ్రెస్ నాయకుడు చెన్నప్ప, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వినాయక మండపాల నిర్వాహకులు, భక్తులు, యువత తదితరులు పాల్గొన్నారు.





# కాజీపేటలో పాత కరెన్సీ రవాణా ముఠా అరెస్ట్

## రూ.1.38 కోట్ల విలువైన రద్దయిన నోట్లు స్వాధీనం

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18 (ప్రజా వీక్షణం న్యూస్)

రద్దయిన పాత కరెన్సీ నోట్లను వరంగల్, హనుమ కొండ ప్రాంతాల్లో చలామణి చేసేందుకు తరలిస్తున్న ఎనిమిది మంది సభ్యుల ముఠాను కాజీపేట పోలీసు లు అరెస్ట్ చేశారు. వారి నుంచి 2016 లో రద్దయిన రూ.500, రూ.1,000 నోట్ల కట్టలు, మొత్తం రూ.1.38 కోట్ల విలువైన పాత కరెన్సీ, ఒక కారు, 10 సెల్ఫోన్లు, రూ.6 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.కాజీపేట ఏసీపీ పింగిళి ప్రశాంత్రెడ్డి తెలిపిన వివ రాల ప్రకారం.. శుక్రవారం ఉదయం కాజీపేట ప్రధాన రహదారిపై సీఐ శ్యాంసుం దర్, సిబ్బంది వాహన తని ఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కని పించిన కారును ఆపేందు కు ప్రయత్నించారు. పోలీ సులను చూసి తప్పించు కునేందుకు ప్రయత్నించిన కారును వెంబడించి పట్టు కుని తనిఖీ చేయగా పాత కరెన్సీ నోట్ల కట్టలు బయట పడ్డాయి. విచారణలో కర్ణా టకకు చెందిన ముల్లా అబ్బాస్ అలీ అలియాస్ ఎం.ఏ. అలీతో పాటు మరో ఏడుగురు కలిసి ముఠాగా ఏర్పడి చెన్నైకి చెందిన రియాజ్ అనే వ్యక్తి నుంచి రద్దయిన నోట్లను తీసుకొ చ్చినట్లు పోలీసులు వెల్ల డించారు. అరెస్టయిన వారిలో ముల్లా అబ్బాస్ అలీ, భాషవేని మల్లేష్, తంగెళ్ల కృష్ణమోహన్, కుక్కల సంపత్, రైనాకుల శ్రీధర్, పల్లపు రాజు, మాంకాల గణేష్, మహేం కాలి శ్యాంసుందర్ ఉన్నా రు. ప్రధాన నిందితుడు అబ్బాస్ అలీపై గతంలో బెంగళూరు, హైదరాబాద్ లోని నారాయణగూడ పోలీస్ స్టేషన్లలో పాత కరె న్సీ మార్పిడికి సంబంధించి న కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించ నున్నట్లు ఏసీపీ వెల్లడించా రు. ముఠాను పట్టుకోవడం లో కీలకంగా వ్యవహరించి న సీఐ శ్యాంసుందర్, ఎస్ ఐలు శివ, మౌనికరెడ్డి, యాదగిరిగౌడ్తో పాటు పోలీసు సిబ్బందిని ఏసీపీ అభినందించారు. రద్దయి న పాత నోట్లను చెల్లుబా టు అయ్యే కరెన్సీగా మార్చిస్తామని చెప్పే వ్యక్తు లను నమ్మవద్దని, అను మానాస్పద ఆర్థిక లావా దేవీలపై వెంటనే పోలీసుల కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.



# ప్రధాని నరేంద్ర మోదీ 76వ పుట్టినరోజు వేడుకలు: కూటమి నాయకుల శుభాకాంక్షలు...

## ఏఎంసీ వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు

పోలవరం సెప్టెంబర్ 18( ప్రజా వీక్షణం):

భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదిన వేడుకలు పోలవరం నియోజకవర్గం లో అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా కూటమి నాయకులు అంతా కలిసి మోదీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేశం కోసం మోదీ చేస్తున్న సేవలను కొనియాడుతూ, ఆయన ఆయురారోగ్యాలతో అఖండమైన ప్రజాసేవను మరింత కాలం కొనసాగించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేకంగా ఆశీర్వద దీపాలు కూడా వెలిగించారు.ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పోలవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఈ సందర్భంగా కొండేపాటి రామకృష్ణ మాట్లాడుతూ... దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజును మనమందరం ఘనంగా జరుపుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. పోలవరం గడ్డపై కూటమి నాయకులు, కార్యకర్తలు ఒకే తాటిపై నిలిచి దీపోత్సవం నిర్వహించడం ఇక్కడి ఐక్యతకు నిదర్శనమని కొనియాడారు.ప్రధాని మోదీ జన్మదిన వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్క కూటమి నాయకుడికి, మహిళా నాయకురాళ్లకు, కార్యకర్తలకు మరియు అభిమానులకు కొండేపాటి రామకృష్ణ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో, ప్రజా సంక్షేమ వేడుకల్లో అందరూ ఇదే ఐక్యతతో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ వేడుకలు పోలవరం నియోజకవర్గం లో ప్రత్యేక ఆకర్షణగా నిలవడమే కాకుండా, శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.




# భక్తులకు అన్న ప్రసాద వితరణ..

దేవరకద్ర సెప్టెంబర్ 18 ప్రజావీక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవ సందర్భంగా ఐదవ రోజు శుక్రవారం రాత్రి గ్రామానికి చెందిన విజయలక్ష్మి చెన్న కృష్ణయ్య, దంపతులు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని దానాల కన్నా అన్న ప్రసాద వితరణ ఎంతో గొప్పదని దానిని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు భజనపరులు పాల్గొన్నారు.



# వెంకటాయపల్లి లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు..

దేవరకద్ర సెప్టెంబర్ 18 ప్రజా వీక్షణం

మండల పరిధిలోని వెంకటయ్య పల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం ప్రజలు బోనాల పండుగ వేడుకలనుఘనంగా జరుపుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ ఆలయాన్ని రంగురంగులతో తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. మహిళలు కొత్త బట్టలు ధరించి కుండలను అలంకరణ చేసి తలపై పెట్టుకుని ఊరేగింపుగా అమ్మవారి ఆలయం వద్దకు వచ్చి ఐదు ప్రదర్శనలు చేశారు. తదుపరి అమ్మవారికి ప్రత్యేకంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో స్థానిక సర్పంచ్ రామాంజనేయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 19, 20న ఎన్ఐటీ వరంగల్ 24వ స్నాతకోత్సవం

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18 (ప్రజా వీక్షణం న్యూస్)

జాతీయ సాంకేతిక సంస్థ (ఎన్ఐటీ) వరంగల్ 24వ స్నాతకోత్సవాన్ని సెప్టెంబర్ 19, 20 తేదీల్లో అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్లో నిర్వ హించనుంది. రెండు రోజు ల పాటు జరిగే కార్యక్రమం లో అండర్గ్రాడ్యుయేట్, పోస్ట్గ్రాడ్యుయేట్, పీహెచ్ డీ, ఎగ్జిట్ డిగ్రీలు కలిపి మొత్తం 1,997 డిగ్రీలను ప్రదానం చేయనున్నారు.సెప్టెంబర్ 19న యూజీ, 20 న పీజీ, పీహెచ్డీ పట్టభద్రు లకు డిగ్రీలు అందజేయను న్నారు. టెక్సాస్ ఇన్స్ట్రు మెంట్స్ ఇండియా మేనేజిం గ్ డైరెక్టర్ సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరవు తారు. ఎన్ఐటీ వరంగల్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్ పర్సన్ డా. బి.వి.ఆర్. మోహన్ రెడ్డి అధ్యక్షత వహించనున్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ విద్యా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడ ల్స్, ఉత్తమ ప్రాజెక్టులు, డిసర్టేషన్లు, పీహెచ్డీ థీసిస్లకు అవార్డులు అందజేయనున్నారు. అలాగే విమానయాన, అంతరిక్ష ఇంజినీరింగ్ రంగంలో సేవలందించిన డా. పద్మనాభన్ కె. మీనన్, సెమీకండక్టర్ రంగంలో విశిష్ట సేవలు అందించిన ఆనంద్ రామమూర్తికి గౌరవ డిగ్రీలు ప్రదానం చేయనున్నారు.



## బద్దిపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**కొత్తపల్లి మండలం సెప్టెంబర్ 18 ప్రజా వీక్షణం**

బద్దిపల్లి గ్రామానికి చెందిన సోమినేని వెంకటేష్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.42,500 చెక్కును అందజేశారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, బీసీ--రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేంద్రరావు సహకారంతో కోడూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ చెక్కును అందించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని గణేష్, సీనియర్ నాయకులు సింగిరాల వెంకటస్వామి, మునిగాల శ్రీనివాస్, తాండ్ర రాజకుమార్, గారేపల్లి వెంకటేష్, ఉప్పు అంజయ్య, మసగొని శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సీఎంఆర్ఎఫ్‌కు సహకరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

**ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి**

**నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు వ్యక్తిగతంగా అందజేయాలి**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి : ప్రజా వీక్షణం సెప్టెంబర్ 18 :**

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యమని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. జగిత్యాల జిల్లాలోని కోరుట్ల మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్‌లో భాగంగా జారీ చేస్తున్న నోటీసులు, వాటిపై నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియ, ఓటర్ల నుంచి సేకరిస్తున్న ఆధారాలు, ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పూర్తి స్థాయిలో, నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల నుంచి సేకరించిన ఆధారాలు, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు, తేడాలు చోటు చేసుకోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లకు సంబంధించిన అన్ని నోటీసులను సంబంధిత ఓటర్లకు వ్యక్తిగతంగా అందజేయాలని ఆదేశించారు. నోటీసుల జారీ, అందజేత, విచారణ, ఓటర్ల నుంచి ఆధారాల సేకరణ, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు తదితర ప్రతి దశను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని అన్నారు. అదే సమయంలో అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి సరిదిద్దేలా చర్యలు చేపట్టాలని సూచించారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే మన లక్ష్యమని, ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతంగా వ్యవహరించడం, నిబంధనలను కచ్చితంగా పాటించడం అత్యంత ముఖ్యమని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, బిఎల్ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రిలో కరెన్సీ నోట్లతో గణపయ్య.. అలంకరణకు రూ.1.45 కోట్లు!

**భద్రాద్రి జిల్లా పాల్వంచలో గణపయ్యకు భారీ అలంకరణ**

**రూ. 1.45 కోట్ల విలువైన కరెన్సీ నోట్లతో ప్రత్యేక అలంకారం**

**వినాయక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం**

**మచిలీపట్నంకు చెందిన బృందంతో నోట్ల అలంకరణ**

తెలంగాణవ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో కొలువైన గణపతి విగ్రహం విశేష అలంకరణతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. బాపూజీ నగర్‌లోని గణనాథుడిని ఏకంగా రూ. 1.45 కోట్ల విలువైన కరెన్సీ నోట్లతో అత్యంత శోభాయమానంగా అలంకరించారు.వినాయక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా శుక్రవారం స్వామివారికి ఈ ప్రత్యేక అలంకరణను నిర్వహించారు. వివిధ విలువలు గల కరెన్సీ నోట్లను ఉపయోగించి స్వామివారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో, గణనాథుడు 'ధనలక్ష్మి గణపతి'గా భక్తులకు దర్శనమిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నానికి చెందిన మెహర్ బాబా డెకరేషన్ బృందం తమ నైపుణ్యంతో ఈ అద్భుత అలంకరణను చేపట్టింది.సుమారు కోటిన్నర రూపాయల విలువైన నోట్లతో ధగధగలాడుతున్న ఈ గణపతిని దర్శించుకునేందుకు పాల్వంచతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ అరుదైన అలంకరణతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మికతతో కూడిన పండుగ వాతావరణం సంతరించుకుంది.

# భక్తి శ్రద్ధలతో యువత వినాయకుని సన్నిధిలో యువత భక్తిశ్రద్ధలతో పూజలు





### చిన్నపిల్లలు, యువకులు, మహిళలు వినాయకుని కండువా ధరించి పూజలు.

**ప్రజా వీక్షణం, గోదావరిఖని :**

వినాయకుని నవరాత్రులు పురస్కరించుకొని యువతలో భక్తి పరవాసంతో నిండిపోయారు. వినాయక మండపంలోని గణనాథునికి నిత్యము పూజలతో పాటు సేవ చేస్తున్నారు. గోదావరిఖనిలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయకుల మండపాల్లో ముఖ్యంగా యువకులు కమిటీలుగా ఏర్పడి తొమ్మిది రోజులు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గణనాధునికి యువత ఉదయం నుంచి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తూ వినాయకుని సన్నిధిలో భక్తి పాటలతో, రాత్రి సమయంలో యువకులు, పిల్లలు, మహిళలు నిత్యము భజన కార్యక్రమంలో మునిగిపోతున్నారు.

**వినాయకుని సన్నిధిలో అన్నదానములు.**

వినాయకుని సన్నిధిలో నిత్యము అన్నదానము నిర్వహిస్తున్నారు. భక్తుల వద్ద నుండి యువకులు చందాలు, అన్నదాతలను ద్వారా వినాయకుని మండపాల వద్ద భక్తులకు అన్నదానములు ఏర్పాటు చేస్తున్నారు. వినాయకుని మండపంలో వినాయకునికి వేద పండితులతో నిత్యము పూజలు చేయిస్తూ ధూప నైవేద్యాలను సమర్పిస్తున్నారు. వినాయకుని సన్నిధిలో హోమాలు, గో పూజలు, కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. 108 రకాల ప్రసాదాలను వినాయకునికి భక్తిశ్రద్ధలతో సమర్పిస్తున్నారు.

**వినాయకుని కండువాలు ధరించి.**

వినాయకుని నవరాత్రులను పురస్కరిం చుకొని చిన్నపిల్లలు, యువకులు, మహిళలు సైతం వినాయకుని కండువను ధరించి తొమ్మిది రోజులు వినాయకునికి నిత్యము పూజలు చేస్తూ వినాయకుని సన్నిధిలో ఉంటున్నారు. పాఠశాల విద్యార్థులు తమ సన్నిధిలోని వినాయకులను దర్శించుకొని పాఠశాలకు వెళ్తున్నారు. అంతేకాకుండా విద్యార్థులు సాయంత్రం పూట పూజలు నిర్వహిస్తున్నారు.



**నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించండి.**

**గోదావరిఖని వన్టౌన్సే ఇంద్రసేనారెడ్డి.**

గోదావరిఖనిలో బుధవారం నాడు నిర్వహించు గణనాధుని నిమర్జనం సందర్భంగా యువకులు ప్రశాంతంగా నిమర్జనం నిర్వహించాలని వన్టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. వివిధ మండపాల్లో కొలువైన గణనాధుని ఉదయం నా త్వరగా పూజలు నిర్వహించి త్వరగా నిమజ్జనం జరిగే లాగా యువకులు కమిటీ సభ్యులు సహకరించాలని, ముఖ్యంగా యువకులు మద్యం సేవించి నిమర్జనంలో పాల్గొనవద్దని, నిమజ్జనం నాడు డీజే లను వినియోగించవద్దని, నిమజ్జనం చేసే సమయంలో గోదావరి నది వద్ద జాగ్రత్తలు వహించాలని, భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నామని, అలాగే నిమజ్జనం సమయంలో పోలీసులకు భక్తులు సహకరించాలని, వినాయక నిమజ్జనం నాడు యువకులు, భక్తులు ప్రశాంతంగా నిమర్జనం నిర్వహించాలని వన్టౌన్ సే ఇంద్రసేనారెడ్డి పిలుపునిచ్చారు.

# సులభంగా.. వేగంగా.. విద్యుత్ బిల్లుల చెల్లింపు - లైన్ లో నిలబడే విధానానికి స్వస్తి

**ఆసిఫాబాద్, సెప్టెంబరు 18 ( ప్రజా వీక్షణం):**

విద్యుత్ వినియోగదారులు బిల్లులను సులభంగా, వేగంగా, ఎలాంటి వ్యయప్రయాసలు లేకుండా చెల్లించేందుకు తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ (టీజీఎన్‌పీడీసీఎల్) డిజిటల్ చెల్లింపు విధానాలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకువచ్చిందని ఆసిఫాబాద్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాడే తెలిపారు.గతంలో విద్యుత్ బిల్లుల చెల్లింపు కోసం బిల్ కలెక్షన్ కేంద్రాలకు వెళ్లి క్యూలో నిలబడాల్సి వచ్చేదని, ప్రస్తుతం డిజిటల్ చెల్లింపు విధానంతో ఆ ఇబ్బందులకు పూర్తిగా స్వస్తి పలికారని చెప్పారు.

**రిటీజీఎన్‌పీడీసీఎల్ యాప్ ద్వారా మరింత సులభంగా:**

వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ లోని గూగుల్ ప్లే స్టోర్ లో టీజీఎన్‌పీడీసీఎల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఖాజ నంబర్‌ను నమోదు చేసుకుని ప్రతి నెలా బిల్లు వివరాలను తెలుసుకోవడంతో పాటు సులభంగా చెల్లించే అవకాశం ఉందని చెప్పారు.డిజిటల్ విధానంలో బిల్లులు చెల్లించడం వల్ల ప్రతి నెలా చెల్లించాల్సిన మొత్తంపై ముందస్తు సమాచారం ఫోన్ కు రావడంతో పాటు అనవసర అపరాధ రుసుములు ఉండవని, చెల్లింపుల వివరాలు డిజిటల్ గా నమోదవడం వల్ల పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు.

**ఏటా 10 శాతం మేర పెరుగుతున్న ఆన్‌లైన్ చెల్లింపులు:**

టీజీఎన్‌పీడీసీఎల్ పరిధిలో డిజిటల్ విధానంలో బిల్లులు చెల్లించే వారి సంఖ్య ఏటా గణనీయంగా పెరుగుతోందని తెలిపారు. ఆసిఫాబాద్ సర్కిల్‌లో 2024-25లో 1,05,137 మంది ఆన్‌లైన్ ద్వారా బిల్లులు చెల్లించగా, 2025-26లో ఆ సంఖ్య 1,28,552కి పెరిగిందని వెల్లడించారు.వృద్ధులు, మహిళలు, ఉద్యోగులు, దూర ప్రాంతాల వారికి ఈ విధానం ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని, వినియోగదారులు డిజిటల్ సౌకర్యాలను సద్వినియోగం




చేసుకుని సకాలంలో బిల్లులు చెల్లించాలని ఎస్ఈ కోరారు.

# ఆర్టీసీ కాలనీలో కుంకుమ పూజ కార్యక్రమం & అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా



**కరీంనగర్ సెప్టెంబర్ 18. ( ప్రజా వీక్షణం)**

కరీంనగర్ లోని ఆర్టీసీ వర్క్ షాప్ ఎదురుగా గల సీతారాంపూర్ 23వ డివిజన్ ఆర్టీసీ కాలనీ గౌడ హాస్టల్ వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద శుక్రవారం కుంకుమ పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది అంతకుముందు నిత్య పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆర్టీసీ కాలనీ లో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని మధ్యాహ్నం సాయంత్రం అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు శుక్రవారం అన్నదాన వితరణ కార్యక్రమం దాతలు పాళోజు రజని లక్ష్మీకాంతం, పాళోజు విజయ్ కుమార్, దివ్య, ఆర్యన్, అంకిత, పాలోజు వినయ్ కుమార్, నాగ రాణి, ఆర్య అరవ్, నాగవరపు కళ్యాణ్, మోహన్, సుజన, రుద్రాంష్ మేధల, ఆధ్వర్యంలో జరిగింది మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు తదుపరి అన్నదాన కార్యక్రమం కొనసాగింది ఈ కార్యక్రమంలో రాచమల్ల సుగుణాకర్, మిర్యాల వెంకటరమణా రెడ్డి, పాలోజి లక్ష్మీకాంతం రావుల కిరణ్ రెడ్డి, రావుల సంపత్, కుమారస్వామి రోహిత్ కుమార్, స్వప్న తదితరులు పాల్గొన్నారు

# చాంపియన్ల జోరు

సమర్‌కండ్: ప్రతిష్టాత్మక చెస్ ఒలింపియాడ్‌లో డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన భారత జట్లు అదరగొడుతున్నాయి. ఓపెన్, మహిళల విభాగంలో ఇప్పటికే వరుసగా రెండు మ్యాచ్‌లు గెలిచిన భారత్.. శుక్రవారం జరిగిన మూడో రౌండ్‌లోనూ అదే జోరును కొనసాగించింది. ఓపెన్ విభాగంలో 3-1తో ఇటలీని ఓడించిన భారత్.. విమెన్ సెక్షన్‌లో 3.5-0.5తో గ్రీస్‌ను చిత్తుచేసింది. ఓపెన్ కేటగిరీలో నిహాల్ సరిన్, గుకేశ్ తమ ప్రత్యర్థులను ఓడించగా ప్రజ్ఞానంద, అర్జున్ డ్రాలతో సరిపెట్టుకున్నారు. అమ్మాయిల విషయానికొస్తే కోనేరు హంపి, వంతిక అగర్వాల్, సవిత శ్రీ గెలుపు జోరును కొనసాగించగా దివ్య దేశ్‌ముఖ్ గేమ్ డ్రా గా ముగిసింది.






# అథ్లెట్లకు మరో సవాల్.. నగోయ నగరానికి తుఫాన్ ముప్పు..!

జపాన్ ఆతిథ్యమిస్తున్న ఆసియా క్రీడల్లో అథ్లెట్లకు వసతులు సవాల్ విరుసుతున్నాయి. ఇది చాలదన్నట్టు వాతావరణం కూడా క్రీడాకారులను పరీక్షించనుంది. ఐచీ నగొాయ వేదికగా జరుగుతున్న ఈ మెగా టోర్నీకి తుఫాన్ ముప్పు పొంచి ఉంది. తీర ప్రాంతమైన ఈ నగరంలో రాబోయే రోజుల్లో గంటకు 100 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశముందని సమాచారం. వాతావరణ శాఖ హెచ్చరికతో అప్రమత్తమైన నిర్వాహకులు అలాంటి విపత్కర పరిస్థితి ఏర్పడితే.. తాత్కాలికంగా అథ్లెట్లను తరలిస్తామని వెల్లడించారు.పద్దెనిమిదో ఆసియా క్రీడలకు విచ్చేసిన అథ్లెట్లకు కంటెయినర్లలో, పెద్ద ఓడలో వసతి ఏర్పాట్లపై పలు దేశాలు పెదవి విరుస్తున్నాయి. క్రీడాకారుల వసతులపై ఇప్పటికే విమర్శలు ఎదుర్కొంటున్న జపాన్.. రాబోయే రోజుల్లో తుఫాన్ తీవ్రతను చవిచూడనుంది. సముద్ర తీర ప్రాంతమైన ఐచీ నగొాయలో ఉష్ణమండల తుఫాన్ దుజాన్) కారణంగా భారీ వర్షంతో పాటు బలమైన గాలులు వీచే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఈ తుఫాన్ గురువారం (సెప్టెంబర్ 17) మధ్య జపాన్ వైపు కదిలిందని ..సెప్టెంబర్ 21 సోమవారం ఇది ఆతిథ్య నగరానికి విస్తరించనుందని సమచారం. దీని ఫలితంగా గంటకు 90 నుంచి 126 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచేందుకు ఆస్కారముందని వాతావరణ శాఖ చెబుతోంది. ఈ విషయంపై నగోయ మేయర్, ఆసియా క్రీడలకు ఉపాధ్యక్షుడిగా వ్యహరిస్తున్న ఐచిరో హిరోసవా మీడియాతో మాట్లాడుతూ.. వర్షంలోనూ టోర్నీ కొనసాగుతుందని చెప్పాడు. ఒకవేళ.. తుఫాన్ తీవ్రతకు బలమైన గాలులు వీస్తే.. క్రీడాకారులను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని ఆయనపేర్కొన్నాడు.

# అగార్కర్ భవితవ్యంపై ఊగిసలాట.. బీసీసీఐ నిర్ణయం తీసుకునేనా..!




భారత సీనియర్ పురుషుల క్రికెట్ జట్టు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ భవితవ్యంపై ఊగిసలాట కొనసాగుతోంది. అక్టోబర్‌లో అగార్కర్ పదవీ కాలం ముగియనుండమే అందుకు కారణం. వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ వరకూ అతడినే కొనసాగిస్తారా? లేదా తదుపరి చీఫ్ సెలెక్టర్‌గా కొత్త వారిని ప్రకటిస్తారా? అనేది తెలియాల్సి ఉంది. ఇప్పటివరకూ ఈ అంశంపై బీసీసీఐ నిర్ణయం తీసుకోలేదు. అయితే.. శుక్రవారం వార్షిక సమావేశంలో అగార్కర్ గురించి చర్చించే అవకాశముందని, ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిందిగా సభ్యులను బీసీసీఐ ఆదేశించినట్టు సమాచారం.ఛీఫ్ సెలెక్టర్‌గా సంచలన నిర్ణయాలతో అజిత్ అగార్కర్ వార్తల్లో నిలిచారు. సీనియర్లను కాదని జూనియర్లకు అవకాశమివ్వడం, కోచ్ గౌతం గంభీర్‌తో కలిసి కుర్రాళ్లను పరీక్షించడం వంటివి కొంతవరకు సత్ఫలితాలనే ఇచ్చాయి. ఈ నేపథ్యంలో అతడి పదవీకాలం ముగిసేందుకు నెల రోజులే ఉంది. వెస్టిండీస్‌తో వన్డే, టీ20లకు స్క్వాడ్ ప్రకటన అనంతరం.. అగార్కర్ భవితవ్యంపై ఏదో ఒక నిర్ణయం వస్తుందని అంతా ఊహించారు.కానీ, బీసీసీఐ మాత్రం హడావిడికి చోటివ్వకుండా.. ఇంకా టైమ్ ఉందిలే అన్నట్టుగా వ్యవహరిస్తోంది. అయితే.. క్రిక్‌బజ్ కథనం ప్రకారం శుక్రవారం జరిగిన 95వ బోర్డు వార్షిక సమావేశంలో అగార్కర్ గురించి ఓ నిర్ణయానికి రావాలని సభ్యులకు బీసీసీఐ సూచించిందని సమాచారం. అలానే జూనియర్ క్రికెట్ టీమ్ సెలెక్టర్ల మార్పుపై కూడా స్పష్టత రానుందని టాక్. ఒకవేళ అగార్కర్‌కు బీసీసీఐ గుడ్‌బై చెబితే.. తదుపరి చీఫ్ సెలెక్టర్ రేసులో మాజీ ఆటగాళ్లు పార్థీవ్ పటేల్, ప్రజ్ఞాన్ ఓఝాలు ఉన్నారనే వార్తలు వస్తున్నాయి.రెండు వరల్డ్‌కప్‌లు టీమిండియా చీఫ్ సెలెక్టర్‌గా అజిత్ అగార్కర్ హయాం మిశ్రమ ఫలితాలనిచ్చింది. అతడు బాధ్యతలు చేపట్టిన కొన్ని రోజుల్లోనే వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత జట్టు అనూహ్యంగా ఓడిపోయింది. కానీ, మరుసటి ఏడాది పొట్టి ప్రపంచకప్‌ను ఒడిసిపట్టింది భారత్. 2024లో రోహిత్ శర్మ బృందం దక్షిణాఫ్రికాను చిత్తు చేసి రెండోసారి టీ20 వరల్డ్‌కప్ ఛాంపియన్‌గా నిలిచింది.అదే ఊపులో స్వదేశంలో న్యూజిలాండ్‌ను చిత్తు చేయాల్సిన టీమిండియా మాత్రం వైట్‌వాష్‌కు గురైంది. ఆటగాళ్ల పేలవ ప్రదర్శనతో సొంత గడ్డపై 12 ఏళ్ల తర్వాత మొదటి సిరీస్ కొల్పోయింది. బోర్డర్ -- గవాస్కర్ ట్రోఫీలోనూ తేలిపోయిన భారత్.. స్వదేశంలో మూడోసారి టీ20 ప్రపంచకప్ ట్రోఫీని ముద్దాడింది. విశ్వవిజేతగా ఐర్లాండ్, ఇంగ్లండ్ గడ్డపై అడుగుపెట్టిన శ్రేయాస్ అయ్యర్ సేన.. క్లీన్‌స్వీప్ అయింది.

# చరణి స్పిన్‌కు జపాన్ విలవిల.. ఆసియా క్రీడల సెమీఫైనల్లో భారత్..!



ఆసియా క్రీడల్లోనూ భారత మహిళల జట్టు అదరగొట్టింది. క్వార్టర్ ఫైనల్లో తిప్పేసిన శ్రీ చరణి(4-10) కెరీర్లోనే అత్యుత్తమ గణాంకాలు నమోదు చేయడంతో అలవోకగా జపాన్‌ను చిత్తు చేసింది టీమిండియా. స్వల్ప ఛేదనలో ఓపెనర్ షఫాలీ వర్మ(40 నాటౌట్, 2-13) విధ్వంసక బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లను బెంబేలెత్తించింది. ఎనిమిది వికెట్ల తేడాతో భారీ విజయం సాధించిన ఉమెన్ ఇన్ బ్లూ సెమీస్‌కు దూసుకెళ్లింది.డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఆసియా కప్‌లో అడుగుపెట్టిన భారత జట్టు టైటిల్ నిలబెట్టుకునే దిశగ సాగుతోంది. నిరుడు గోల్డ్ మెడల్‌తో సత్తా చాటిన హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం.. దర్జాగా సెమీస్‌లో దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో జపాన్ బ్యాటర్లను శ్రీ చరణి(4-10) వణికించింది. ఈ తెలుగమ్మాయి సంచలన ప్రదర్శనరతో 57 పరుగులకే ఆతిథ్య దేశం జట్టు కుప్పకూలింది. అనంతరం ఓపెనర్ షఫాలీ వర్మ(40 నాటౌట్) తుఫాన్ ఇన్నింగ్స్‌తో 5 ఓవరల్లోనే ఉమెన్ ఇన్ బ్లూ జయకేతనం ఎగురవేసింది. చరణి, షఫాలి పోటీపడి తొలుత బ్యాటింగ్ చేసిన జపాన్‌ను భారత స్పిన్నర్లు స్వల్ప స్కోర్‌కే కట్టడి చేశారు. ఓపెనర్ అయకా కటో స్టఫోర్డ్(25) ప్రతిఘటించినా.. శ్రీ చరణి(4-10), షఫాలీ వర్మ(2-13)ల ధాటికి మిగతా వారు ఇలా వచ్చి అలా వెళ్లారు. ఒకే ఓవర్లో రెండేసి వికెట్లతో చరణి జపాన్‌ను కోలుకోలేని దెబ్బకొట్టింది. ఈ స్పిన్ ద్వయం వికెట్ల వేటతో ప్రత్యర్థిని 57కే పరిమితం చేసింది టీమిండియా. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఐదు ఓవర్లలోనే టీమిండియా ఉఫ్‌మనిపించింది.ఓపెనర్ షఫాలీ వర్మ(40 నాటౌట్) మెరుపు అరంభాన్నిస్తూ.. 15 బంతుల్లోనే ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో విరుచుకుపడింది. జి.కమలిని(0), భారతి ఫుల్‌మాలి(6)లు విఫలమైనా షఫాలి దూకుడుతో జపాన్ బౌలర్లు అల్లాడిపోయారు. రీచా ఘోష్(12 నాటౌట్) జతగా టీమిండియాకు 8 వికెట్ల విజయం కట్టబెట్టింది డాషింగ్ ఓపెనర్. అద్భుత విజయంతో సెమీస్ చేరిన భారత్.. ఫైనల్ బెర్తు కోసం సెప్టెంబర్ 20వ తేదీన బంగ్లాదేశ్‌ను ఢీ కొట్టనుంది. అదే రోజు ఉదయం తొలి సెమీస్‌లో పాకిస్థాన్, శ్రీలంక తలపడనున్నాయి.

# అభివందనం..30 బంతుల్లోనే శతకం




మూడో టీ20లో భారత్ జయకేతనం.. 3-0తో సిరీస్ స్వీప్ విధ్వంసం.. శాంతి మంత్రం.. శతకం తర్వాత ఓం నమః శివాయ అంటూ ధ్యానముద్రతో అభిషేక్ బాల్స్ 34 రన్స్ 108 ఫోర్లు 9 సిక్సర్లు 11 రికార్డు బ్రేక్ చేసిన అభిషేక్ శర్మ మూడో టీ20 సిరీస్‌లో భారత్ జయకేతనం న్యూఢిల్లీ : టీమిండియా డ్యాషింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ (34 బంతుల్లో 9 ఫోర్లు, 11 సిక్సర్లతో 108) తన బ్యాట్ పవర్‌తో మరోసారి రికార్డులను షేక్ చేసేశాడు. ఖతర్నాక్ ఆటతో ఢిల్లీ ఫిరోజ్‌షా కోట్లా మైదానం దద్దరిల్లేలా చేశాడు. పిడుగుల్లాంటి షాట్లతో అఫ్గానిస్థాన్ బౌలింగ్‌ను ఊచకోతకోశాడు. బంతి దొరికిందే ఆలస్యం.. బౌండరీ అవతలే దాని గమ్యం అన్నట్టుగా బాదేస్తూ 30 బంతుల్లోనే శతక గర్జన చేశాడు. టీ20ల్లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ఐసీసీ ఫుల్ మెంటర్ టీమ్ క్రికెటర్‌గా రికార్డు సృష్టిస్తూ.. భారత్ తరఫున వేగవంతమైన శతకంతో హిట్‌మ్యాన్ రోహిత్ శర్మను దాటేస్తూ.. అతను సృష్టించిన విధ్వంసంతో గురువారం జరిగిన మూడో, చివరి టీ20లో భారత్ 127 పరుగుల తేడాతో అఫ్గానిస్థాన్‌ను చిత్తుగా ఓడించింది. సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. అభి ధాటికి తొలుత భారత్ 20 ఓవర్లలో 221/7 స్కోరు చేసింది. సంజూ శాంసన్ (35 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 50) ఫిఫ్టీతో ఆకట్టుకున్నాడు. అనంతరం ఛేదనలో అఫ్గాన్ 14.1 ఓవర్లలో 94 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ (25) టాప్ స్కోరర్. నితీశ్ రెడ్డి (3/25), రవి బిష్ణోయి (3/26), అక్షర్ (2/9) దెబ్బకొట్టారు. అభిషేక్‌కే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, సిరీస్ అవార్డులు లభించాయి. హిందూ పూజాసామగ్రి కొనండి

ప్రజావీక్షణం
దినపత్రిక

# స్టార్‌డమ్ వలనే ఆయన సీఎం కాలేదు.. విజయ్ గెలుపుపై నాని కామెంట్స్!



టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం తన తాజా సినిమా 'పారడైజ్' ప్రమోషన్స్‌లో భాగంగా తమిళనాడులో బిజీగా గడుపుతున్నారు. ఈ సందర్భంగా చెన్నైలో జరిగిన ప్రమోషనల్ ఈవెంట్‌లో నాని చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సౌత్ సినిమా ఇండస్ట్రీతో పాటు రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ రాజకీయ ప్రవేశం మరియు ఆయన సాధించిన విజయాలపై నాని స్పందిస్తూ ఆసక్తికరమైన కామెంట్లు చేశారు.కేవలం విజయ్ పెద్ద స్టార్ కావడం వలనో, ఆయన సినిమాలు బాక్సాఫీస్ వద్ద కోట్ల వసూళ్లు సాధించడం వలనో ప్రజలు ఆయనకు ఓటు వేయలేదని నాని అభిప్రాయపడ్డారు. విజయ్ ప్రజల్లో ఒకరిగా కలిసిపోయారని, తమిళనాడులోని ప్రతీ ఇంటా ఆయన ఒక కుటుంబ సభ్యుడిగా మారాడని, ఆ గాఢమైన అనుబంధం వల్లే ప్రజలు ఆయనను నమ్మి గెలిపించారని నాని కొనియాడారు. తాను అసెంబ్లీకి సంబంధించిన విజయ్ క్లిప్పింగ్స్‌ను చూశానని, ఆ దృశ్యాలు చాలా అద్భుతంగా అనిపించాయని నాని పేర్కొన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల పాటు విజయ్ అద్భుతమైన పాలన అందించాలని, తమపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరి నమ్మకాన్ని ఆయన నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు.

# ఆరు నెలల్లో వెయ్యికోట్లు



'పుష్పా' ఫ్రాంచైజీ, యానిమల్, ఛావా, సికిందర్, ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాలతో ఓకే ఏడాది వేలకోట్ల వసూళ్లు రాబట్టి సినీ సామ్రాజ్యానికి క్వీన్‌గా అవతరించింది రష్మిక మందన్న. ఇక ఏ హీరోయిన్‌కైనా ఈ స్థాయి ట్రాక్ రికార్డు కష్టమే అని అంతా అనుకుంటున్న తరుణంలో ఉన్నట్టుండి మలయాళ భామ మమితాబైజు ఊడిపడింది. ఆర్నెల్ల క్రితం ధనుష్‌తో ఆమె నటించిన 'కర' సినిమా పెద్దగా ఆడలేదు. కానీ 50కోట్ల వసూళ్లు రాబట్టింది. ఇక అక్కడ్నుంచి మొదలైంది మమితాబైజు విజయవిహారం.ప్రదీప్ రంగనాథ్‌తో ఆమె నటించిన 'డ్యూడ్' సినిమా వందకోట్ల వసూళ్లు రాబట్టింది. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌తో కలిసి నటించిన 'జననాయగన్' 300కోట్లు, రీసెంట్‌గా విడుదలైన మలయాళ చిత్రం 'బెత్లహోమ్ కుటుంబ యూనిట్' చిత్రం 300కోట్లు, సూర్య తాజా బ్లాక్‌బస్టర్ 'విశ్వనాథ్ అండ్ సన్స్'తో 260కోట్లు.. ఇలా కేవలం ఆరు నెలల వ్యవధిలోనే తన సినిమాల వసూళ్లతో వెయ్యికోట్ల మార్క్‌ని దాటేసింది మమితా బైజు. ఆమె నటించిన మూడు సినిమాలు వరుసగా 200కోట్ల వసూళ్లు రాబట్టడం విశేషం

# బిగ్ బాస్ తెలుగు 10లో ఊహించని ట్విస్ట్.. రీ ఎంట్రీతో చరణ్‌కు స్పెషల్ పవర్

బిగ్ బాస్ తెలుగు 10లో 11వ రోజు ఎపిసోడ్ ఆసక్తికరమైన మలుపులతో సాగింది. తొలి వారంలోనే ఎలిమినేట్ అయిన ఆర్జే చరణ్ అనూహ్యంగా మళ్లీ హౌస్‌లోకి అడుగుపెట్టి హౌస్‌మేట్స్‌కు షాక్ ఇచ్చాడు. అంతేకాదు, రీ ఎంట్రీతోనే చరణ్‌కు బిగ్ బాస్ ప్రత్యేక అధికారాన్ని కూడా ఇచ్చాడు. మరోవైపు కెప్టెన్సీ కంటెండర్స్ టాస్క్ రెండో స్థాయిలో జరిగిన పరిణామాలు కూడా ఆసక్తిని రేకెత్తించాయి. ఎపిసోడ్ ప్రారంభంలో వర్షిణి, ముఖేష్ మధ్య సాన్నిహిత్యం మరోసారి చర్చకు వచ్చింది. వర్షిణి కొంతకాలంగా ముఖేష్‌తో సన్నిహితంగా ఉంటున్న విషయాన్ని హౌస్‌లోని ఇతర సభ్యులు గమనిస్తున్నారు. ఇదే విషయాన్ని నరేష్, అమన్‌లతో వర్షిణి మాట్లాడుతున్న సమయంలో నరేష్ నేరుగా ప్రశ్నించాడు. ముఖేష్ అంటే ఇష్టమా? అతడు లవర్‌నా, ఫ్రెండా అంటూ అడగడంతో వర్షిణి సిగ్గుపడుతూ అలాంటిదేమీ లేదని చెప్పింది.అయితే ముఖేష్‌ను తానే అడిగి తెలుసుకుంటానని నరేష్ చెప్పాడు. ఈ సంభాషణ జరుగుతున్న సమయంలో ముఖేష్ వర్షిణికి తెలియకుండా ఆమె వెనుకే కూర్చుని ఉండటం, ఒక్కసారిగా ఆమెను తాకడంతో వర్షిణి భయపడటం, ఆ తర్వాత సిగ్గుతో నవ్వడం ఎపిసోడ్‌లో ప్రత్యేకంగా నిలిచింది. ఇక కెప్టెన్సీ కంటెండర్స్ టాస్క్ రెండో స్థాయిలో త్రిగుణ్, రామ్ ప్రసాద్, దేబ్జానీ పోటీ పడ్డారు. మొదటి దశను మిగతా ఇద్దరికంటే ముందుగా పూర్తి చేసిన దేబ్జానీ.. రెండో దశలో మాత్రం వెనుకబడింది. దీంతో ఆమె కెప్టెన్సీ కంటెండర్ అయ్యే అవకాశాన్ని కోల్పోయింది. అదే సమయంలో యమలోకంలోని భటుల వేషధారణలో కొందరు హౌస్‌లోకి ప్రవేశించడంతో హౌస్‌మేట్స్‌లో ఉత్కంఠ నెలకొంది. వారిలో కొందరు ఎవరినైనా ఎలిమినేట్ చేయడానికి వచ్చారని సభ్యులు భావించారు.

# హీరో సుహాస్‌పై వర్ణ వివక్ష విమర్శలు.. నెటిజన్ల తీవ్ర ఆగ్రహం..!



గ్లామర్ ప్రపంచమైన సినిమా రంగంలో టాలెంట్ ముఖ్యం కానీ రంగు, రూపాలు కాదనే విషయం మరోసారి చర్చనీయాంశమైంది. తాజాగా 'మండాడి' సినిమా సక్సెస్ ఈవెంట్‌లో ఆ చిత్ర దర్శకుడు చేసిన వ్యాఖ్యలు ఇండస్ట్రీలో సంచలనం సృష్టించాయి. తన సినిమాలో నటించిన టాలీవుడ్ నటుడు సుహాస్ కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న అవమానాల గురించి ఆ దర్శకుడు ప్రస్తావించారు. సుహాస్ నల్లగా ఉన్నాడంటూ కొందరు తీవ్రమైన కామెంట్లు చేశారని, తన సొంత ఊర్లోనూ రంగును బేస్ చేసుకుని కొందరు ఎద్దేవా చేశారని సుహాస్ ఎమోషనల్ అయిన విషయాన్ని ఆ డైరెక్టర్ గుర్తుచేసుకున్నారు. తమిళనాడు వంటి ప్రాంతాల్లో రంగు ఆధారంగా వివక్ష చూపించరని, ఏ నటుడిని వారి కలర్ ఆధారంగా అంచనా వేయకూడదని ఆయన పేర్కొన్నారు. అయితే ఈ వ్యాఖ్యలు టాలీవుడ్‌ని ఉద్దేశించి దర్శకుడు చేశాడని పలువురు తప్పుబడుతున్నారు. తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ నటుల రంగును బట్టి వారిని అంచనా వేయరని. స్నేహితుల మధ్య సరదాగా లేదా చిన్నతనంలో రంగును ఉద్దేశించి చేసుకునే కామెంట్లను కొందరు పెద్దవి చేసి చూడటం సరికాదని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. టాలీవుడ్ ప్రేక్షకులకు నటుల రంగుతో ఎలాంటి సంబంధం లేదని, కేవలం మంచి కథలు, సహజమైన నటన మాత్రమే వారికి ముఖ్యమని సినీ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. ఇందుకు ఉదాహరణగా కోలీవుడ్ స్టార్లు రజనీకాంత్, ధనుష్, విజయ్ సేతుపతి వంటి నటులకు తెలుగు ప్రేక్షకులు ఇస్తున్న నీరాజనాలను గుర్తుచేస్తున్నారు. రంగుతో సంబంధం లేకుండా కేవలం ప్రతిభను మాత్రమే నమ్ముకుని ఎదిగిన సుహాస్ ప్రయాణం ఎందరికో స్ఫూర్తిదాయకమని, ప్రేక్షకులు ఎప్పుడూ టాలెంట్‌కే పట్టం కడతారని చెప్పడానికి ఇదే నిదర్శనమని అభిమానులు పేర్కొంటున్నారు.



# ఓటీటీలోకి వచ్చేసిన రవితేజ 'ఇరుముడి'.. స్ట్రీమింగ్ ఎక్కడంటే?

మాస్ మహారాజా రవితేజ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'ఇరుముడి' ఓటీటీలోకి వచ్చేసింది. టాలెంటెడ్ డైరెక్టర్ శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, తండ్రీకూతుళ్ల మధ్య ఉండే పవిత్రమైన భావోద్వేగాలు మరియు అంకితభావంతో కూడిన భక్తి నేపథ్యంలో రూపొందింది. థియేటర్లలో ప్రేక్షకులను ఎంతగానో అలరించిన ఈ సినిమా, ఇప్పుడు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు నేటి నుంచి (సెప్టెంబర్ 18) ప్రముఖ డిజిటల్ స్ట్రీమింగ్ వేదిక 'నెట్‌ఫ్లిక్స్' (చీవ్‌టత్రీఱఞ) లో అధికారికంగా స్ట్రీమింగ్ అవుతోంది.కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఈ చిత్రం ఒకేసారి అందుబాటులోకి రావడం విశేషం. కుటుంబ సమేతంగా హాయిగా ఇంటి వద్దే కూర్చుని చూసేందుకు తగిన చక్కటి ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. థియేటర్లలో ఈ సినిమాను వీక్షించలేకపోయిన ప్రేక్షకులు, అభిమానులు నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఈ అద్భుతమైన చిత్రాన్ని వీక్షించవచ్చు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com